16లో..

# ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి పని



నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 9, జూలై 2023 | 16 పేజీలు



## ఏవో పోస్టుల మంజూరుకు

# మోక్షమెప్పుడో..?

- కొత్త మండలాలకు మంజూరు కాని పోస్టులు
- ఉన్న ఏవోలకు అదనపు భాధ్యతలు
- పనిభారంతో ఇబ్బందులు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు

వివరాలు 2లో..




ప్రభాతవార్త, సూర్యాపేట

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. రైతుల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని పేర్కొంటున్నారు. రైతులు దేశానికి వెన్నుముక అంటున్నారు. రైతు వేదికల నిర్మాణంతో రైతులు మండల కేంద్రాలకు రాకుండా ఇబ్బందులు తొలగాయంటున్నారు. వ్యవసాయ విస్తరణాధికారుల నియామకంతో రైతుల సమస్యలు పరిష్కారమవుతున్నట్లు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నిత్యం వ్యవసాయశాఖ సిబ్బంది, రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారం చూపుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కానీ కొత్తగా ఏర్పాటు చేసిన మండలాలకు మాత్రం నేటికీ మండల వ్యవసాయశాఖ అధికారుల పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయలేదనే విమర్శలు



## దిక్కుతోచని స్థితిలో

# వామపక్షాలు..

- పోటీకే పరిమితమా..
- సీట్లు గెలిచే యోగమా..?

నల్లగొండటౌన్, ప్రభాతవార్త :

వామపక్ష పార్టీలకు దిక్కుతోచడం లేదు. ఒకవైపు ఎన్నికలు దగ్గరకు వచ్చేస్తున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలలో తమపార్టీలు పోటీ చేసే అవకాశం ఉంటుందో లేదో వారు నిర్ణయించుకోలేక పోతున్నారు. కేవలం పోటీకి పరిమితం కావాలా..సీట్లు గెలిచే యోగం ఈసారైనా ఉంటుందా..అనే మీమాంస పార్టీలలో నడుస్తోంది. అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితితో కలిసి వెళితేనే ఎడ్వాంటేజ్ ఉంటుందని, తమ పార్టీలకు ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయనేది వారిఆశ. అయితే కెసిఆర్ వారిని దగ్గరకు రానివ్వడం లేదు. ఈ నేపథ్యంలో తాము ప్రస్తుతానికి భారాసా పొత్తులోనే ఉన్నాం.. అని పొత్తులు వీగిపోయినట్లుగా

2లో...



ధరలు పెరిగె..
మెనూ అమలు భారమాయె!

వివరాలు 2లో..

## గాడితప్పిన

# మధ్యాహ్న భోజనం

ప్రభాతవార్త-నల్లగొండ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు గాడితప్పుతోంది. పెరిగిన కూరగాయలు, నిత్యావసర ధరలు, బిల్లుల చెల్లింపుల జాప్యంతో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదు. ఈవిద్యాసంవత్సరంలో కొత్త మెనూను అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాలు అమలు కావడం లేదు. కోడిగుడ్ల ధరలు పెరగడంతో వాటిని విద్యార్థులకు కొన్ని చోట్ల పెట్టడం లేదని తెలుస్తోంది. విద్యార్థులు మధ్యాహ్న బోజనం రుచించని కూరలతో చేసేందుకు అయిష్టత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రైలు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు



16లో...

# ఏవో పోస్టుల మంజూరుకు మోక్షమెప్పుడో?

మొదటి పేజీ తరువాయి

వెల్లువెత్తుతున్నాయి. రోజు రోజుకు వ్యవసాయ శాఖలో కూడా పనులు, కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి మండలానికి ఒక వ్యవసాయ శాఖ అధికారి అవసరం. 11 అక్టోబర్, 2016న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మండలాలను ఏర్పాటు చేసింది. కానీ మండల వ్యవసాయశాఖ అధికారుల పోస్టులను మాత్రం మంజూరు చేయలేదు. పక్క మండలాల వ్యవసాయశాఖ అధికారులకు అదనపు భాద్యతలను అప్పగించి కాలం వెల్లదీస్తుంది. గత ఏడు సంవత్సరాలుగా కొత్త మండలాలకు ఏవో పోస్టులు మంజూరు చేయకపోవడం, ఉన్న వారికే అదనపు భాద్యతలు అప్పగించి నడిపించడం ఎంత మేరకు సమంజసమంటున్నారు. 2016కు ముందు రాష్ట్రంలో 459 మండలాలు ఉన్నాయి. 2016లో అదనంగా 125 కొత్త మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్రంలో మండలాల సంఖ్య 584కు చేరింది. కొత్తగా ఏర్పాటు చేసిన 125 మండలాలకు వ్యవసాయశాఖ అధికారుల పోస్టులు మంజూరు చేయలేదు. ఉన్న వారితోనే నడిపిస్తున్నారు తప్ప కొత్త పోస్టులు మంజూరు చేయకపోవడంతో పనిభారం అధికమవుతుందని పలువురు అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా పలు పాత మండలాల్లో కూడా మండల వ్యవసాయశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఏవోతో పాటు ఏఈవోలు కూడా అవసరం. క్లస్టర్ల వారీగా అధికారులు, సిబ్బంది, అందుబాటులో ఉండి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. రైతు వేదికల్లో రైతు సదస్సులను నిర్వహించి వరి, ఇతర పంటల సాగులో తీసుకోవాల్సిన చర్యలను అధికారులు తెలియజేయాలి. ఏవోలు లేకపోవడంతో పలు సందర్భాల్లో ఏఈవోలతో సమావేశాలు నిర్వహించి ముగించాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ఏవో పోస్టులు మంజూరు చేయాలని పలువురు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. జిల్లా వ్యవసాయశాఖ అధికారులు కూడా కొత్త మండలాలకు ఏవో పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నేటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఉన్న వారితోనే పనులు చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత కొ ంత కాలంగా భూసార పరీక్షలు కూడా నిర్వహించడం లేదు. ప్రభుత్వం నుండి అనుమతి రాకపోవడంతో అధికారులు నిలిపివేశారు. భూసార పరీక్షలు ఆవశ్యకత ఉన్నప్పటికీ నిర్వహించకపోవడంతో రైతులు ప్రశ్నిస్తున్నారు. విత్తనాలపై సబ్సిడీలు ఎత్తివేశారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు అధిక ధరలు చెల్లించి యంత్రాలను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. యంత్ర పరికరాల వినియోగంపై అవగాహన కల్పించాల్సిన అధికారులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ఏవోలకు అదనపు భాద్యతలు అప్పగించడంతో పనిభారం అధికమైంది. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొత్త మండలాల్లో ఏవో పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇంచార్జి భాద్యతలు అప్పగించిన ఏవోలు సమావేశాలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి వెళు ్తంటారు. కొన్ని సందర్భాల్లో ఏఈవోలే సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం కొత్త మండలాలకు ఏవో పోస్టులు మంజూరు చేసి ఇబ్బందులు తీర్చాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## దిక్కుతోచని స్థితిలో వామపక్షాలు..

మొదటి పేజీ తరువాయి

కెసిఆర్ ప్రకటించకపోవడమ అందుకు కారణం అని వారు చెప్పుకుంటున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రాజీనామా కారణంగా వచ్చిన మునుగోడు ఉప ఎన్నిక సమయంలో బిజెపికి అవకాశం ఇవ ్వకూడదనే ఉద్ధేశ్యంతో కెసిఆర్ వామపక్షాల సాయం తీసుకున్నారు. అప్పటికి కెసిఆర్ జాతీయ రాజకీయా ల్లో కొత్త కూటమిని తానే తెరపైకి తెచ్చి చక్రం తిప్పగలననే విశ్వాసంతో ఉన్నారు. వామపక్ష నేతలను పక్కన పెట్టుకొని సభలో మాట్లాడిన కెసిఆర్ వారితో స్నేహబంధం మునుగోడుతో ముగిసిపోయేది కాదని, అసెంబ్లీ ఎన్నికలలో, పార్లమెంట్ ఎన్నికలలో కూడా కంటిన్యూ అవుతుందని వెల్లడించారు. కానీ కెసిఆర్ మునుగోడు గెలుపు తర్వాత వామపక్ష నేతలను దగ్గరకు రానివ్వలేదు. ఈలోగా జాతీయ రాజకీయాలలో కూటమి సమీకరణాలు మారుతూ వచ్చాయి. కాంగ్రెస్ కూడా లేని విపక్ష కూటమి ఏర్పాటు చేయాలని కెసిఆర్ విఫల ప్రయత్నం చేయగా మోడిని గద్దె దించగల విపక్ష కూటమికి కాంగ్రెస్ మాత్రమే సారధ్యం వహించగలదనే నమ్మకంతో వామపక్షాలు ఆ జట్టులో చేరి కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. జాతీయస్థాయిలో లెఫ్ ్ట పార్టీలు కాం గ్రెస్ జెండా మోస్తు ండగా.. లోకల్‌గా తెలంగాణలో వారిని ఆదరించడానికి ఇపుడు కూడా కెసిఆర్ సిద్ధంగా ఉన్నారా అనేది అనుమానమే. పైగా అసెంబ్లీ ఎన్నికలలో వారికి సీట్లు కేటాయించినంత మాత్రాన పార్లమెంట్ ఎన్నికల సమయానికి వారుజాతీయ పార్టీ సూచనలను కాదని, తెలంగాణలో భారాసకు మద్దతు ఇస్తారా? అనే అనుమానం కూడా కెసిఆర్‌లోఉంది. అందుకే ఆయన వారిని దూరం పెడుతున్నారనే విశ్లేషణలు ఉన్నాయి. భారాస పొత్తు కుదరకపోతే గనుక..కాంగ్రెస్‌తో కలిసి వెళ్లేది లేదని లెఫ్ట్‌కు బలం ఉన్నచోట్ల మాత్రమే పోటీ చేస్తామని తమి ్మనేని వీర భద్రం తదితరులు వెల్లడించడం గమనార్హం.

## గాడితప్పిన మధ్యాహ్న భోజనం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. దాదాపు 6నెలల బిల్లులు, గౌరవ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల రెండు,మూడు నెలల బిల్లులను విద్యాశాఖ మంజూరు చేసినా..కొన్నిచోట్ల కార్మికులకు చేరలేదు. ప్రభుత్వం కార్మికులకు పెంచిన గౌరవ వేతనాలు అమలు కావడం లేదు. అప్పుచేసి వంట చేస్తున్నా బిల్లులు పెంచడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇష్టారాజ్యమే...

జిల్లాలో పలు పాఠశాలల్లో వంట గదులు సరిపోక ఆరుబయిట వంటలు చేస్తున్నారు. ఇక పెరిగిన ధరలు పెండింగ్‌లో ఉన్న బిల్లులతో కొత్త మెనూ అమలు చేయడం లేదని వంట కార్మికులు చెబుతున్నారు. రూ.5చొప్పున కోడిగుడ్డు ధర ప్రభుత్వం చెల్లిస్తుండగా, మార్కెట్‌లో ప్రస్తుతం దాని ధర రూ.7పలుకుతుందన్నారు. వాటిని కూడా అందించడం లేదని చెబుతున్నారు. మెనూకు భిన్నంగా తక్కువ ధరలో దొరికే ఒకేరకం కూరగాయలతో వంట చేయడంతో రుచించడం లేదని విద్యార్థులు చెబుతున్నారు.

### ఆర్థిక భారం..

కొందరు విద్యార్థులు తక్కువ ధరలో దొరికే ఒకేరకం కూరగాయలతో భోజనం పెడుతుండటంతో రుచిగా లేదంటున్నారు. కొందరు ఇళ్లకు వెళ్తుండగా, మరికొందరు ఇంటి నుంచి తెచ్చుకున్న పచ్చడితో తింటున్నారు. కొత్త మెనూ అమలుతో మరింత ఆర్థికభారం పడుతుందని, ఈక్రమంలో దాన్ని అమలు చేయడం లేదని కొందరు మధ్యాహ్న బోజనం ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. నిత్యావసర ధరలు పెరగడం, పాత బిల్లులే నెలల తరబడిగా రాని కారణంగా అప్పుచేసి భోజనం పెడుతున్నామని తెలిపారు.

# టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్రవేశపెట్టిన టీ-9 టిక్కెట్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్స్ (60 సంవత్సరాల పైబడిన వారు) కోసం టీ -9 టిక్కెట్‌ను టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రవేశపెట్టింది. ఈ టిక్కెట్ ద్వారా రూ.100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో ఒక్కసారి రానూపోను ప్రయాణం చేయవచ్చు. జూన్ 18న అందుబాటులోకి తెచ్చిన ఈ టిక్కెట్‌కు ప్రయాణికుల నుండి మంచి స్పందన వస్తుంది. ఇప్పటికే 11 వేల మంది ఈ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. టీ -9 టిక్కెట్ సమయాలను సవరించాలని సంస్థ దృష్టికి కొందరూ



ప్రయాణికులు తీసుకువచ్చారు. ఈ అభ్యర్థులను పరిశీలించిన తరువాత ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సమయాన్ని సంస్థ పెంచింది. తిరుగు ప్రయాణంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించేందుకు గాను కొత్తగా రూ.20తో కాంబీ టిక్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ టిక్కెట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.20 నుండి రూ.40 ఆదా అవుతుందని, ఈ టిక్కెట్‌ను మహిళలు, సీనియర్ సిటిజన్స్ కొనుగోలు చేసి క్షేమంగా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి .. సంస్థను ఆదరించాలి అని టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ కోరారు. తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల సౌకర్యార్థం టీ-9 టిక్కెట్‌ను సంస్థ అందుబాటులోకి తెచ్చిందని వారు తెలిపారు. ఈ టిక్కెట్లకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040 69440000, 04023450033ను సంప్రదించాలని సూచించారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షులు శోభారాణి కలిసిన జ్యోతిఅయోధ్యరెడ్డి



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** టీపీసీసీ ఉపాధ్యక్షులు బంద్రు శోభారాణిని తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరెడ్డి జ్యోతి అయోధ్యరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా జ్యోతిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట్‌చారికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సహకారంతో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని శనివారం గ్రామశాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్, బుద్ది మల్లయ్య, సాప కనకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంటవార్పుతో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది శనివారం మూడవ రోజు సమ్మె శిభిరంలో కూర్చున్నారు. వంటావార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు కూరెళ్ళ క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు రేగటి శ్రీను, గౌరవ అధ్యక్షులు పెండెం సత్యపాల్, నోముల స్వామి, సూదగాని రమేష్, సుధాకర్, సైదులు, రఫీక్, బోడరామ నరసయ్య, పద్మ, లలిత, ఉప్పలమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**తిప్పర్తి, జులై8, (ప్రభాతవార్త):**
తిప్పర్తిలోని సిలార్‌మియాగూడెంలో దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసిన మహా నాయకుడు డా. వైఎస్ఆర్. అతి చిన్న వయసులోనే పిసిసి అధ్యక్షునిగా వ్యవహరిస్తూ అధికార పదవులు లేకున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉన్న నికార్స్ అయిన నాయకుడు. 2004లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఏర్పడడానికి అలుపెరుగని కృషి చేసిన వ్యక్తి. రాహుల్‌గాంధీ భవిష్యత్తు ప్రధానంగా చేయాలని కలలు కన్న నాయకులు రాజశేఖర్‌రెడ్డి. ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి క్షణం క్షణం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డ రాజనీతిజ్ఞుడు. విద్యుత్ బకాయిల రద్దు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ, 108 సేవలు, కేంద్ర విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజురియింబర్స్‌మెంట్, ముస్లిం మైనార్టీల కోసం రిజర్వేషన్లు, వృద్ధులకు పెన్షను వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మహా నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ ఎంపిటిసి లోడంగి వెంకటేశ్వర్లు, బత్తుల సోమరాజు, భాస్కర్, పాల్వాయి సాగర్, వంగూరు గిరి, బండి సంజీవ, ఇంజమూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 60ను అమలు చేసి కనీస వేతనం అమలు చేయాలి

**మునగాల, జూలై 8 (ప్రభాతవార్త)**



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కారి ్మకులు బిల్లు కలెక్టర్ కారోబార్ల సమ స్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర ్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు సోమవంగు రాధాకృష్ణ ప్రభు త్వాన్ని కోరారు. శనివారం గ్రామ పంచాయితీ కార్మికులు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మూడవ రోజు సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర ్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జిల్లా పంచాయితీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రాజేష్, వెంకటేశ్వర్లు, సుందరయ్య, వీరయ్య, వసరాం, ముత్తయ ్య, లక్ష్మణ్, ఉదయ్, రేణుక, నాగేంద్ర, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం, జూలై 8 (ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారి ్మకులు చేస్తున్న సమ్మె శనివారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని, 11వ పిఆర్‌సి ప్రకారం కార్మికులకు రూ. 19500 వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, కార్మికులు వెంకన్న, గురవయ్య, నాగభూషణం, లచ్చయ్య, రాములు, అంజయ్య, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తాం

**...పాండురంగారెడ్డి**

**త్రిపురారం,8జులై,(ప్రభాతవార్త):**
సమాజంలోని పేద నిరుపేద, అభాగ్యులకు అండగా ఉండేందుకు తమ ఫౌండేషన్ చేస్తున్న సేవలను విస్తృత పరచనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. తమ సేవా కార్యక్రమంలో భాగంగా దుగ్గేపల్లి ,కొనతాలపల్లి ,లక్ష్మీపురం, కామారెడ్డిగూడెం, కోమటిగూడెం తది తర గ్రామాలలోని పేదరికంలో ఉన్న ,వివిధ కారణాలతో బాధపడుతున్న 35మంది బాధితులకు 1,75వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచులు జొన్నలగడ్డ వెంకటరెడ్డి ,రమేష్‌రెడ్డి,చిమట మట్టయ్య యాదవ్, దాసరి అడవయ్య,తదితరులతో కలిసి స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు.సామాజిక సేవలో భాగంగా,మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా తమ ఫౌండేషన్ పనిచేస్తుందని, నిస్వార్థంగా పనిచేస్తున్న తమ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, తిరుమలగిరి (సాగర్) వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, నాయకులు బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శానయంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, ప్రభావతి, సంజీవరెడ్డి, ఫౌండేషన్, సమన్వయ కర్త మండలి లింగయ్య, మండల కార్యనిర్వాహకులు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**నడిగూడెం, జూలై 8 (ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను వైఎస్ఆర్‌టిపి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన నడిగూడెంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేశారన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు రహీమ్, నర్సింహారెడ్డి, లింగయ్య, పవన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి పుస్తకాలు బహూకరణ


**నడిగూడెం, జూలై 8 (ప్రభాతవార్త**



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల గ్రంధాలయానికి ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి జెఈఈ పుస్తకాలను శనివారం బహుకరించారు. రూ. 7 వేలు విలువ చేసే పుస్తకాలను లైబ్రేరియన్ సిహెచ్. నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. పాఠశాల గ్రంధాలయంలో వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నందున గ్రంధాలయ పీరియడ్స్‌లో చదువు కోవాలన్నారు. ఇంటర్ విద్యార్థులు జెఇఇ పుస్తకాలను ఉపయోగించుకుని సీట్లు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ్ర ఎం. వసంత, ఎ. రేణుక, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు

**చింతపల్లి,8జులై,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండల కేంద్రంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం పానుగంటి రాములు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలోని వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి ఫలాలను ప్రతి పేదవాడికి అందించిన మహోన్నత వ్యక్తి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి కోటేష్, కొప్పుల నరేష్, కొప్పుల శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వైద్యశాలల్లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందించాలి

కోదాడ రూరల్, జూలై 8 (ప్రభాతవార్త)



సమాజ శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రైవేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యం అందించేందుకు జర్నలిస్టులకు కోదాడ వైద్యులు సహకరించాలని నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌కు వినతిపత్రం అంద జేసి మాట్లాడారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జారీ చేసిన కార్డులను కొన్ని ప్రైవేట్ వైద్యశాలలోల వైద్యులు ఉచితంగా ఓపీ చూడడం లేదని, ఐఎంఏ అధ్యక్షులుగా చొరవ తీసుకుని హెల్త్ కార్డుపై ఉచిత సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ల్యాబ్‌లో పరీక్షలకు, మందుల కొనుగోలులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. సమాజంలో వైద్యులు, జర్నలిస్టుల సేవలు ఎంతో కీలకమన్నారు. వైద్యులకు జర్నలిస్టుల సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోటపల్లి నాగరాజు, చెరుకుపల్లి శ్రీకాంత్, మాతంగి సైదులు, కోశాధికారి చీమ చంద్రశేఖర్, కార్యదర్శి శివదాసు, శ్రీహరి, నజీర్, రాయల వెంకన్న, అశోక్‌రెడ్డి, శ్రీను, మహ్మద్, గడ్డం లక్ష్మీనారాయణ, అత్తాబ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి

కోదాడ రూరల్, జూలై 8 (ప్రభాతవార్త)



జనహృదయ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం యాదగిరి, శ్రీనివాసరెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్, బాజాన్, కోటేశ్వరరావు, వెంకటాచారి, మాతంగి బసవయ్య, సైదిబాబు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కోదాడ టౌన్, జూలై 8 (ప్రభాతవార్త)



ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలు అన్నారు. ఈ నెల 23న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు జాయింట్ యాక్షన్ ఫర్ రెస్టోరేషన్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కమిటీ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలుకై దేశవ్యాప్తంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే ఈ నెల 23న జరిగే సదస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవి మంగ, రామనర్సయ్య, నాగేశ్వరరావు, శ్రీదేవి, సైదులు, పిచ్చమ్మ, హనుమంతరావు, మండవ ఉపేందర్, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, మోతీలీల్, బుచ్చయ్య, బాలరాజు, సతీష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

అనంతగిరి, జూలై 8 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 2019లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు, ఎంబిఏ పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల సందర్భంగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమేష్, మంథని జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. విష్ణువర్ధన్‌లు విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ క్రమశిక్షణ, అంకితభావం ద్వారా తమ భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. అందుకు దృఢమైనర సంకల్ప బుద్ధితో ఉండాలన్నారు. అంతే కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. మంచి ఆలోచనా సరళి, మన సనా ర్గానికి పునాది అవుతుందన్నారు. కళాశాల టాపర్‌గా నిలిచిన కొండా సంధ్యను పల్లా రాఘవరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందజేశారు. కళాశాల ఛైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంధ్యను చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, నాగపవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అనంతగిరి, జూలై 8 (ప్రభాతవార్త)



గ్రామపంచాయితీ కార్మికుల, ఉద్యోగుల వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర క్ర విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగు సత్యనారాయణ, సోమపంగు రాధాకృష్ణ, గుండు సురేష్, దేగ అనుమంతు, నెమ్మాది ఉపేందర్, హనుమంతు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పద్మ, శ్రావణ్, కిరణ్, మట్టపలి వీరబాబు, ప్రసాద్, రాములు, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

కోదాడ టౌన్, జూలై 8 (ప్రభాతవార్త)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు దీక్ష చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వాలు వీరి సేవలను ఉపయోగించుకుని కేవలం శాలువా, పూలదండలతో సన్మానించి చేతులు దులుపుకుంటుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న తరుణంలో కార్మికులు చాలీ చాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, రాధాకృష్ణ, ఆవుదొడ్డి ధనమూర్తి, బాగ్దాద్, మాతంగి బసవయ్య, సైదిబాబు, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

మునగాల, జూలై 8 (ప్రభాతవార్త)

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, ఎండి రషీద్, చింతకాయల శ్రీనివాస్, గ ంధం అంజయ్య హాజరై రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భ ంగా కాసర్ల కోటయ్య మాట్లాడుతూ నేడు దేశంలోనే తొలిసారిగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, ఉచిత కరెంట్, జలయజ్ఞం, పొదుపు సంఘాలకు, పావలవడ్డీ రుణాలు వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్రం విడిపోయిన ప్రభుత్వాలు మారిన పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాం గ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్, పసుపులేటి గోపి, అమరగాని కార్తీక్, సంగిశెట్టి సుధాకర్, ఎం. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

నడిగూడెం, జూలై 8 (ప్రభాతవార్త)

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి వెంకటనారాయణ తల్లి శెట్టి సరోజినమ్మ దశదినకర్మలో బిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొని సంతాపం తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, చిలుకూరు జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, నాయకులు చలపతి, ప్రవీణ్‌కుమార్, కొత్తపల్లి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జాజిరెడ్డిగూడెం 08 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. శనివారం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఆధ్వర్యంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

### పర్మిషన్ అడ్డగూడూర్, ఎత్తేది పేరబోయినగూడెం, వర్ధమానుకోట

### అడ్డుకున్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్న పోలీసులు, నాయకులు

నాగారం 08 (ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి అధికార పార్టీ ఆధ్వర్యంలో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు అన్నారు. మండలంలోని పేరబోయినగూడెం నుండి వందలాది లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏలాంటి పర్మిషన్స్ లేకుండా పేరబోయినగూడెంలో ఇసుకను మొత్తం తరలించి నేలను మాత్రం మిగిల్చారు. పేరబోయినగూడెం నుండి మొదలైన అక్రమ ఇసుక రవాణా వర్ధమానుకోట దాకా చేరుకున్నది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న ప్రజలపై కేసులు పెట్టి పోలీసులు నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వందలాది లారీల ద్వారా ఇసుక రవాణా చేయడం వల్ల పేరబోయినగూడెం రోడ్డంతా అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. బిక్కేరు వాగులో నీరు నిల్వ లేకపోవడం వలన బోర్లు ఎండిపోయి పంటలు పండక వ్యవసాయ భూములు బీడు భూములుగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణాను ఆపాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తక్షణమే అక్రమ ఇసుక రవాణా ఆపకపోతే నాగారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు మరియు ఉవ్వెత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ఆరాధ్య ఫౌండేషన్ అధ్యక్షులుగా గుండా దుర్గయ్య

శాలిగౌరారం 08 (ప్రభాతవార్త



మండల ఆరాధ్య ఫౌండేషన్ నూతన కార్యవర్గ ఎన్నికను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుండా దుర్గయ్య, గౌరవాధ్యక్షులుగా కల్లెపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా లక్ష్మణచారి, ప్రధాన కార్యదర్శిగా పజ్జూరి రవిందర్‌రెడ్డి, కార్యదర్శిగా బత్తుల వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా జిట్టబోయిన యాదయ్య, కోశాధికారిగా తోనుకూరి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా బొల్లేపల్లి సైదులు, యూత్ అధ్యక్షులుగా జోగు అరవింద్ ఎన్నికయ్యారు. అనంతరం ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జాజిరెడ్డిగూడెం 08 (ప్రభాతవార్త

నేడు (ఆదివారం) అర్వపల్లి గ్రామంలో చెట్లు కొట్టుట కార్యక్రమం ఉన్నందున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. అర్వపల్లి టౌన్ ఫీడర్ ఎల్‌సిలో ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి


శాలిగౌరారం 08 (ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల కార్మికులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ నాయకులు మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. మందుల సామెల్ నిరవధిక సమ్మెలో పాల్గొని పంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఎండనక, వాననక వెట్టిచాకిరీ చేస్తున్న ప్రభుత్వం వారికి వేతనాలు పెంచడంలో సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. కార్మికుల పనికి తగినట్లుగా వేతనాలు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులకు సామెల్ రూ.5 వేలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరాకుల యాదగిరి, పదాల రమేష్, కత్తుల వెంకన్న, నాగయ్య, మందుల అంజయ్య, పంచాయతీ కార్మికులు వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మ మురారి

తుంగతుర్తి 08 (ప్రభాతవార్త



తుంగతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బ్రహ్మ మురారి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలో డిసిఆర్బిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సిఐ నాగార్జునగౌడ్‌ను డిసిఆర్బికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయనకు ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి 08 (ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీత జయచందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య, వార్డు సభ్యులు కొల్లూరి అంజయ్య, వీరబోయిన రమేష్, కొల్లూరి నర్సయ్య, డీలర్ యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

అడ్డగూడూరు 08 (ప్రభాతవార్త



తమ సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అన్ని గ్రామాల పంచాయతీ సిబ్బంది శనివారం మూడవ రోజు ధర్నా నిర్వహించారు. చౌళ్లరామారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల సర్పంచ్‌లు నిమ్మనగోటి జోజి, నారగోని అంజయ్య హాజరై సంఘీభావం తెలిపి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలెంల మల్లయ్య, బోనాల శివ, మందుల మల్లేష్, అంజయ్య పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభకు తరలిన బిజెపి శ్రేణులు

తుంగతుర్తి 08 (ప్రభాతవార్త



వరంగల్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు బిజెపి శ్రేణులు శనివారం వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి రావడం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. తరలివెళ్లిన వారిలో బిజెపి నాయకులు ఉప్పల లింగయ్య, గాజుల మహేందర్, నాగరాజు, ఉప్పుల వెంకన్న, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

చండూరు,8జులై,(ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను కోవర్టులు అని పాల్వాయి స్రవంతి వ్యాఖ్యానించడం గురిగింజ సామెత మాదిరిగా ఉందని అన్నారు. గతంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలతో స్రవంతి 6సంవత్సరాలు సస్పెండ్ చేయబడిందని,2018 ఎన్నికలతో పాటు,ఉప ఎన్నికల్లో ఇతర పార్టీలనుండి కోట్ల రూపాయలు వెనకేసుకుందని ఆరోపించారు.ఆంధ్ర కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు అమ్ముకుని మునుగోడు వెనుకబాటుకు కారణం అయ్యారని అన్నారు.తన తండ్రి గోవర్ధన్‌రెడ్డి పేరును ఆమె అప్రతిష్టపాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్‌తో లోపాయకారి ఒప్పందాలు చేసుకుని, మండల కమిటీల సాకుతో గాంధీభవన్‌లో గొడవలు చేసి పార్టీ మారడానికి ఆమె ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉప ఎన్నికలలో కనీసం డిపాజిట్ తెచ్చుకోలేకపోయిందని గుర్తు చేశారు.పార్టీ ప్రయోజనాలకోసం ఇప్పటికైనా చలమల్లతో కలిసి పనిచేయాలని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే నామినేటెడ్ పోస్టులు తీసుకోవాలని కోరారు.స్రవంతి ఇదేవిధంగా గొడవలు చేయాలని చూస్తే నియోజకవర్గ పరిధిలో తిరనియ్యమని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉన్నారని తెలిపారు.పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్ అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో వంగూరి యాదయ్య,పాలకూరి నాగరాజు,జావిద్,షఫీ,బెల్లంకొండ శేఖర్,చొప్పరి రాజు, కురుపాటి గణేష్, కల్లెట్ల మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త

తమ న్యాయపరమైన కోరికలను తీర్చాలని, కనీస వేతనం, రెగ్యులరైజేషన్, ప్రమోషన్లు వంటి డిమాండ్లు ప్రభుత్వం తీర్చడంలో విఫలమయ్యిందని, ఎంతో కాలంగా ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటున్నా బుట్ట దాఖలు చేస్తున్నారు కాబట్టే నేడు వారు సమ్మె బాట పట్టారని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పంచాయితీ సిబ్బంది నిరవధిక సమ్మె మూడవ రోజులో భాగంగా ఆయన దీక్షా శిబిరంలో వారితో పాటు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.25 వేల జీతం, 10 లక్షల రూపాయల జవిత భీమా, ఉద్యోగ భద్రత వంటి అన్ని అంశాలను అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కారోబార్, బిల్ కలెక్టర్లను, పంచాయితీ కార్యదర్శులుగా నియమిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా వెంటనే గ్రామపంచాయితీ సిబ్బంది కోరికలను వెంటనే తీర్చాలని ఆయన గ్రామపంచాయితీ సిబ్బంది తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు ప్రజ్ఞాపుర ం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, వేముల వెంకన్న, పుల్లెంల లింగయ్య, బైరోజు వెంకటాచారి, లింగాల రాములు, మంద అంజమ్మ, ప్రజ్ఞాపురం శ్రవణ్ కుమార్, జటంగి శంకర్, వడ్డేపల్లి శ్రీను, జాని, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, ప్రజ్ఞాపురం సందీప్, నరేశ్, బోయపల్లి ఆర్యాగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు




## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

కొండమల్లేపల్లి, జులై 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు డా.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి టిపిసిసి సభ్యులు డా.వేణుధర్‌రెడ్డి పూలమాల వేసి అనంతరం కేక్‌కట్ చేసి నాయకులు ఒకరినొకరు తినిపించుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ డా.రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి సైదులు, సర్పంచులు గడ్డం శ్రీరాములు, ఆర్.రవినాయక్, రాకేశ్ నాయక్; పంది రుద్రమ్మశ్రీను, కొర్ర లచ్చిరాంనాయక్, బొడిగె శంకర్‌గౌడ్, అందుగుల ముత్యాలు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజునాయక్, సుమన్‌నాయక్, సుక్యానాయక్, యాదగిరి, అనిల్, అభిషేక్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలిసి వ్యాపారం చేసుకోవాలి - సర్పంచ్

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



గ్రామంలో ప్రాంతాల భేదం లేకుండా పోటీతత్వంతో కాకుండా సామరస్య వాతావరణంలో వ్యాపారం చేసు కోవాలని నార్కట్‌పల్లి సర్పంచ్ దూది మెట్ల స్రవంతి వెంకన్న అన్నారు. గ్రామంలో మారా ్వడీల వ్యాపారం వద్దంటూ వినతి చేసిన గ్రామ వ్యాపరస్థులకు మార్వాడీలకు మధ్య సంధి కుదిర్చారు .ఇప్పటికి ఉన్నవారు తప్ప కొత్తవారు వ్యాపారంలోకి రాకుండా చూడాలని, నాణ్యమైన వస్తువులను సమాన ధరలకు విక్రయించాలని, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాకుండా అందరూ ఒకే రకంగా వ్యాపారం చేసుకోవాలని, నకిలీ వస్తువులను అమ్మకూడదని, అటువంటివి ఏమైనా వెలుగులోకి వస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపరస్థుల కమిటిలో సభ్యులుగా చేరి అందరితో సమానంగా నడుచు కోవాలని అన్నారు. సర్పంచ్ చేసిన సూచనలను గౌరవిస్తామని కొత్తవారు వ్యాపారాలు చేయకుండా చూస్తామని మార్వాడి వ్యాపరస్థులు హామీ ఇచ్చారు. అందరికీ యోగ్యమైన విధంగా సూచించినందుకు సర్పంచ్‌కు వ్యాప రస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోడ వెంకన్న, కొప్పు అంజనీ కుమార్, అర్థం శ్రీనివాసులు, బెల్లి వెంకన్న, బోయపల్లి శ్రవణ్ కుమార్, బండారు సంతోష్, కనకారావు, బండారు శ్రీనివాసులు, పల్లెర్ల సత్యనారాయణ, నాగరాజు, యాదగిరి, వివిధ రంగాల వ్యాపరస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి బసుకు నివాళులు

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త

నమ్మిన సిద్ధాంతానికి కడవరకూ కట్టుబడి ఉండి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోయేలా జీవించిన మహానేత జ్యోతిబసు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు అన్నారు. శనివారం జ్యోతిబసు 109వ జయంతి సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. జ్యోతి బసు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. దేశరాజకీయాల్లోనే విశిష్ట నేతగా గురింపు పొంది, ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ యోధుడు, 23 ఏళ్ళ పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా నిరాటంకంగా ఉండి రికార్డు సృష్టించారని కొనియాడారు. ప్రజలు మనల్ని ప్రేమించేవరకు మనం ప్రజల వద్దకు వెళుతూనే ఉండాలని ఆయన నమ్మిన




సిద్ధా ంతమని వారు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, దండు శంకర్ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షుడు, మాదగోని సైదులు, ఐద్వా నాయకులు కల్లూరి యాదమ్మ, దండు ఉషమ్మ, ఒంటెపాక రేణు, దండు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు భరోసా ఇచ్చిన ఎంపిపి

కొండమల్లేపల్లి, జులై 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కుటుంబ కలహాలతో సయ్యద్ రహమాన్ సమీనా బేగం దంపతులు మరణించగా వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి దంపతులు వారి ఇంటికివెళ్లి ఆ చిన్నారులతో ముచ్చటించి వారికి ధైర్యం చెప్పి వారి అమ్మమ్మ తాతయ్యలతో మాట్లాడి చిన్నారులను అన్నివిధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. పెద్దమ్మాయి ఆసిఫాను గురుకుల పాఠశాలలో చేర్పించడంతో పాటు, మిగిలిన ఇద్దరు పిల్లల బాగోగులు కూడా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపి సిరాజ్‌ఖాన్, పెద్దిశెట్టి సుధాకర్, బక్కలయ్య, అందుగుల లింగయ్య, రమావత్ సేవానాయక్, ఎండి ఖధీర్, చేపూరి కార్తీక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్పల్లి క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.9.70 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అండాలుకు లక్ష రూపాయల ఎల్‌ఓసి చెక్కును ఆయన అందజేశారు. నిరుపేదలకు వైద్యఖర్చుల పిమిత్తం అందజేసే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, యల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ సిబ్బంది డిమాండ్లను వెంటనే తీర్చాలి

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త

ఇచ్చిన హామీల మేరకు గ్రామ పంచాయితీ సిబ్బంది జీతాలు పెంచడం తోపాటు వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు కొన సాగుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె మూడవరోజుకు చేరిన నేపథ్యంలో ఆయన దీక్షా శిబిరానికి చేరి వారికి మద్దతుగా నినాదాలు చేశారు. పంచాయితీ సిబ్బందికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార ్యరకమంలో పిఆర్‌పిఎస్ నాయకులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోది సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

చింతపల్లి,8జులై,ప్రభాతవార్త:

వరంగల్‌లో నిర్వహించిన భారత ప్రధాని నరేంద్రమోడి విజయ సంకల్ప సభకు శనివారం బిజెపి మండల శాఖ నుండి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. డిసిఎం, కార్లు తదితర వాహనాలలో కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. సభకు వెళ్లినవారిలో బిజెపి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, కుర్మపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, పోలెపల్లి సర్పంచ్ బ్రహ్మాచారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీను, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



# జిపి కార్మికులకు రూ.19వేల కనీస వేతనం ఇవ్వాలి

**-బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు**

**-జెపిసి జిల్లా చైర్మన్ సిహెచ్ లక్ష్మినారాయణ**



పెద్దవూర, జూలై 8 ప్రభాతవార్త:

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్‌సి జీవో 60 ప్రకారం రూ.19వేల కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెపిసి చైర్మన్ సిహెచ్ లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెపిసి ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరుకున్న సందర్భంగా పెద్దవూర మండల సమ్మె శిబిరాన్ని సందర్శించిన అనంతరం సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడుతూ తెలంగటాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ కమీషనర్, కలెక్టర్, డిపిఒ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌లకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదు కాబట్టే ఈనెల 6 నుండి సమ్మెలోకి వెళ్లామని అన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి, బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. పోటీగా కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం ఉన్న జెపిసి రాష్ట్ర కమిటీ తోటి చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.మంగారెడ్డి, పూరె ప్రభాకర్, మండల నాయకులు పిట్టల అంజయ్య, రాజారావు, ఆర్.కృష్ణ, శ్రీను, భీమరాజ్ భిక్షం, వెంకటయ్య, యాదమ్మ, చెన్నారెడ్డి, మధు, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే వైఎస్సార్ పథకాల అమలు సాధ్యం

డిండి, జూలై 8, ప్రభాతవార్త



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని డిండి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ముదావత్ మల్లేష్ నాయక్ అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు 108 అంబులెన్స్ ప్రతి మండలానికి ఏర్పాటు చేశారన్నారు. జలయజ్ఞం నిరుపేద కుటుంబాలకు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు ప్రతి నిరుపేద కుటుంబానికి ఆరోగ్యశ్రీ తదితర హామీలను నెరవేర్చిన ఘనత వైయస్సార్‌దేనన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో డిండి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు బల్మూరి లక్ష్మయ్య, అవుట మల్లేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్నదినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోల వెంకటేష్, పొలం లక్ష్మణ్, ఎదుర్ల రామకృష్ణ, ఎం.డి.మహమ్మద్‌గౌస్, మెడికల్ మూడావత్ హరిచంద్ నాయక్, మొహమ్మద్ ఖాదర్, ప్రసన్నకుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు నల్లగంతుల శివ, మూడావత్ కిషన్‌నాయక్, రమేష్‌నాయక్, గణేష్‌నాయక్, ఎడ్ల మాధవ్, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి**

డిండి, జూలై 8, ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. డిండి మండలకేంద్రంలో మూడో రోజు సమ్మెలో పాల్గొంటున్నా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిఓ నెంబర్.51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ అనే పదాన్ని తొలగించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్‌చేశారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు, ఎవరైనా గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మికులను సహాయ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్ గా నియమాంకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెను విఫలం చేసేందుకు తాత్కాలిక ప్రాతిపదికన మల్టీపర్పస్ వర్కర్స్‌ని ఎంపిక చేసుకోవాలని చూస్తుందన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి ప్రభుత్వం ప్రత్యామ్నయ మార్గాలు అన్వేషించకుండా వీలైనంత తొందరలో కార్మిక నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమించేలా చేయాలన్నారు. ప్రజలు, అధికారులు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గ్రామపంచాయతీలో పనిచేసేది బడుగు బలహీన వర్గాల ప్రజలేనని వారి పట్ల ప్రభుత్వం కానీ అధికారులు కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండ వేతనాలు పెంచాలని దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నునె వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు లింగమయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జవహర్‌లాల్, పర్వతాలు, లింగమ్మ, శ్రీను, కృష్ణయ్య, గణేష్, గంగమ్మ, భారతి, రాములు, రాజు, జంగయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

## పార్టీ నేతను పరామర్శించిన జడ్పీటిసి బలరామ్

కట్టంగూర్, జూలై 8 ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రాపురంనకు చెందిన బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి హన్మంత్ అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పరామర్శించారు. ఈసందర్భంగా హన్మంత్ ఆరోగ్యపరిస్థితిని గురించి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ వెంట మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిటిసి నల్లమాద వీరమ్మసైదులు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలశాఖ అధ్యక్షులు ఊట్కూరి శంకర్, సర్పంచి ప్రియాంకగణేష్, నాయకులు పులిగిల్ల వెంకన్న, దేవరకొండ నరేష్ పాల్గొన్నారు.

## సమ్మె విరమణకు చొరవ చూపాలి

త్రిపురారం,8జూలై,ప్రభాతవార్త:



గ్రామ పంచాయితీలలో పారిశుధ్యం,పర్యావరణ పనులు చేపట్టడంలో క్రియా శీలక పాత్ర పోషిస్తున్న పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల సాధనకు చేస్తున్న సమ్మెను విరమింపజేయడంలో ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను అన్నారు.మండల కేంద్రంలో గత 3రోజులుగా పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం ఆయన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్యతో కలిసి మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అనుసరించి అర్హతగల వారందరికీ 11వ పిఆర్సీని అమలు చేయడంతోపాటు ఈఎస్ఐ, ఈపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక నిధితో పంచాయితీ కార్మికుల వేతనాలు నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయాలన్నారు. కార్మికులకు ప్రమాదబీమాతో పాటు అర్హులైన వారందరికీ సర్వీస్‌ను క్రమబద్దీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవోజి సురేష్,ముత్తమ్మ, అల్లాడి శీను,చింతకుంట్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి


చిట్యాల రూరల్, జూలై 8 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని వైఎస్ఆర్‌టిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి పోకల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రాజేందర్, రామన్నపేట, నార్కెట్‌పల్లి మండలాల అధ్యక్షులు మేడబోయిన వెంకటేశ్వర యాదవ్, బాసని నర్సింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పోకల దామోదర్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికుని మృతికి దైద సంతాపం

కట్టంగూర్, జూలై 8 ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల సత్యనారాయణ అకాల మరణం చెందడంతో శనివారం కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ ఘనంగా నివాళు లర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నివాళు లర్పించిన వారిలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ దైద స్వప్న, దేవిక, అబ్దుల్ మజీద్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి:ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి





**తిప్పర్తి, జులై 8, ప్రభాతవార్త:**

నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మ గూడెం, ఇండ్లూరు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ప్రారం భించారు. అద్దంకి హైవే నుండి తిప్పలమ్మగూడెం వరకు పంచాయితీరాజ్ రూ. 17.40లక్షల వ్యయంతో బీటి రెన్యువల్ రోడ్డును, ఎఫ్‌డిఆర్ రూ. 20లక్షల వ్యయంతో కల్వర్లు పనులను ప్రారంభించారు. అనంతరం ఇండ్లూరులో ఇండ్లూరు నుండి చందనపల్లి వరకు రూ. 4.34కోట్ల వ్యయంతో ఆర్‌అండ్‌బి బిటి రోడ్డు రెన్యువల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఇండ్లూర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 20ఏళ్ళుగా గత పాలకుల చేతిలో నిర్లక్ష్యాన్ని గురికాబడిన నల్లగొండ నియోజకవర్గం ఇచ్చిన మాట ప్రకారం కెసిఆర్ నల్లగొండ నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని రూ. 1150కోట్ల వ్యయంతో నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నారని అనేక అభివృద్ధి కార్యక్రమాలు నేడు నల్లగొండలో శరవేగంగా నిర్మాణం పూర్తి చేనుకుంటున్నాయని గతంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ప్రజా ప్రతినిధులు ప్రజలు ఇండ్లూర్ చందనపల్లి రోడ్డు అధ్వానంగా మారిందని వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమకు తెలియజేసిన వెంటనే ఈ రోడ్డు బిటి రెన్యూవల్ కొరకు మంత్రితో మాట్లాడి రూ. 4.34కోట్లు మంజూరు చేయిస్తామని, అలాగే మోత్కూరు నుండి సందెనపల్లి వరకు డబుల్‌రోడ్డుకు కూడా ప్రయత్నం చేస్తామని దీంతో అనేక గ్రామాలకు లింకు రోడ్ సౌకర్యం ఏర్పడి ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికే మామిడాల గోదావరిగూడెం వాగుపై నాలుగున్నర కోట్లతో బ్రిడ్జి పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. ఇండ్లూరు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ కొరకు పదిలక్షలు సిడిపి నిధులను మంజూరు చేస్తమని తిప్పలమ్మగూడెంలో కూడా సిసి రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈకార్య క్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మండల రైతు బంధు కమిటి కోఆర్డినేటర్ ముత్తినేని శ్యాంసుందర్, నాయకులు లొడంగి గోవర్ధన్, వల్లపురెడ్డి కోటిరెడ్డి, గుండా సత్యనారాయణ, వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దొంతమ్ ఇంద్రసేనారెడ్డి, వైస్ సింగిల్ విండో చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, ఎంపిటిసి సందీప్‌రెడ్డి, సర్పంచ్‌లు రొట్టెల రమేష్, మార్త శ్రీదేవి, సైదులు, ఎస్‌కె మోయిజ్, బత్తిని పురుషోత్తం, కోన జానయ్య, వల్లపుభట్ల ప్రవీణ్ కుమార్, పూజర్ల ఆదిలక్ష్మి, మండలపార్టీ కార్యదర్శి వనపర్త నాగేశ్వర్‌ఆరవు, నాయకులు రామచంద్రు, యాదగిరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొంద్రస్వరూప, కొమ్మగిరి, జంగా రవీందర్, చింత శ్రీనివాస్‌రెడ్డి, లవిశెట్టి రవి,గ్రామశాఖ అధ్యక్షులు గుండబోయిన సైదులు, గడ్డమీద గురవయ్య, కొల్లు నాగయ్య, రామకృష్ణ, రాగి మురళి, గడుగోజు సత్య నారాయణ, తదితరులు వెంట ఉన్నారు.

# మరుపురాని మహానేత వైఎస్ఆర్

**తిప్పర్తి, జులై 8, ప్రభాతవార్త:**



తిప్పర్తిలోని సిలార్‌మియాగూడెంలో దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖం రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. నల్లగొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసిన మహా నాయకుడు డా. వైఎస్ఆర్. అతి చిన్న వయసులోనే పిసిసి అధ్యక్షు నిగా వ్యవహరిస్తూ అధికార పదవులు లేకున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉన్న నికార్స్ అయిన నాయకుడు. 2004లో జరగిన ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఏర్పడడానికి అలుపెరుగని కృషి చేసిన వ్యక్తి. రాహుల్‌గాంధీ భవిష్యత్తు ప్రధానంగా చేయాలని కలలు కన్న నాయకులు రాజశేఖర్‌రెడ్డి. ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి క్షణం క్షణం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డ రాజనీతిజ్ఞుడు. విద్యుత్ బకాయిల రద్దు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ, 108 సేవలు, కేంద్ర విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజురియింబర్స్‌మెంట్, ముస్లీం మైనార్టీల కోసం రిజర్వేషన్లు, వృద్దులకు పెన్షను వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మహా నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా పాదూరి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాద్రి పాలెం సర్పంచ్ దొంతినేని సౌజన్య తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయ కుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, ఎంపిటిసిలు పల్లె ఎల్లయ్య, బత్తిని మట్టయ్య, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు కొమ్ము వెంకన్న, మామిడాల సర్పంచ్ నాగమణి అంబేద్కర్, మాజీ సర్పంచ్ శౌరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, ఎస్.కె అలీ,తండు సతీష్‌గౌడ్, గోనే కరుణాకర్, గౌస్, బాలు, రాము, గుండగోని పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్

**చిట్యాల రూరల్, జూలై 8 ప్రభాతవార్త**

పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య మంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ సందర ్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్, మండల యూత్ కాంగ్రెస్ నాయ కులు శిరబోయిన శ్రీనాథ్ యాదవ్, ఓబిసి, మైనార్టీ సెల్ ఎండి జావేద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి శ్రీనివాస్, బుట్టి పెంటయ్య, పల్లె మల్లేష్, మహంకాళి లింగయ్య, మేడి యాదయ్య, గోలి శంకరయ్య, ఆదిపల్లి యాదయ్య, సుంకరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఎరసానిగూడెంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**కట్టంగూర్, జూలై 8 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వ అదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు,తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికులకు మండలంలోని ఎరసానిగూడెంలో శనివారం ఎరసానిగూడెంలో నల్గొండ లేబర్ ఆఫీస్ అధ్యర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి)హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈక్యాంపులో రూ.15వేలకుపైగా విలువైన మందులను పంపిణీ చేసి ఉచితంగా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్‌సి హెల్త్‌కేర్ డాక్టర్ పవన్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఎస్‌సి జిల్లా కోఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, జిల్లా క్యాంపు కోఆర్డినేటర్ బండారు శంకరయ్య, మక్కపల్లి మధు,గ్రామ సర్పంచ్ వినోద శేఖరరెడ్డి, సత్యనారాయణచారి, బి.రాజు, వి.శేఖర్, శిరీష పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**దేవరకొండ,8జులై,ప్రభాతవార్త:**



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ దేవరకొండ నియోజకవర్గంలోని 86మందికి రూ.24.50 లక్షలు సిఎం సహాయనిధినుండి మంజూరు అయిన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, పొన్నబోయిన సైదులు, కుంభం శ్రీశైలం గౌడ్,శీలం శేఖర్‌రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,ఇలియస్ పటేల్, స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకులాల కళాశాలలో స్పాట్ అడ్మిషన్

**దేవరకొండ,8జులై,ప్రభాతవార్త:**



మండలంలోని కొండభీమనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోఉన్న పెంచికల్ పహాడ్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉమా సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతిలో ఉత్తీర్ణులై గిరిజన విద్యార్థినిలకు ఈ నెల 10న మిర్యాలగూడలోని పాత శివాని స్కూల్లో గిరిజన సంక్షేమ గురుకులాల బాలికల పాఠశాలలో గిరిజన బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించ నున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఉదయం 10గంటలకు ప్రారంభం అయ్యే స్పాట్ అడ్మిషన్‌లకు వచ్చే గిరిజన విద్యార్థినిలు తమ ఒరిజినల్ టిసి,మెమో,కుల,ఆదాయ ధ్రువీకరణపత్రాలు,ఆధార్ జీరాక్స్‌లతో పాటు 3కలర్ పాస్‌పోర్టుసైజ్ ఫోటోలతో హాజరు కావాలని సూచించారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

## - ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు

**మేళ్ళచెరువు జూలై 8 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మూడవరోజు నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల మండలస్థాయి సమ్మె శిబిరంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు పాల్గొని మదతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న సిబ ్బందిని, పారిశు ద్ధ్య కార్మికుల ఉద్యోగాలను వెంటనే రెగ్యులర్ చేయాలని, గ్రామపంచాయితీలలో పని చేసే వారిని అందరినీ ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే సదుపాయాలన్నీ గ్రామపంచాయితీలలో పని చేసే సి బ్బందికి ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులకు కనీసం నెలకు రూ.25వేల వేతనం ఇవా ్వలని, కారా ్యలయంలో పనిచేసే అర్హత గల సిబ్బందికి కార్యదర్శులుగా నియామకం చేయాలని రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఓజో ఫౌండేషన్ సభ్యులు కూడా శిబిరంలో పాల్గొని సమ్మెకు మద్దతిచ్చారు. ఫౌండేషన్ తరపున రెండు క్వింటాళ్ల బియ్యం,20 కేజీ ల కందిపప్పు విరాళంగా ఇచ్చారు. ఈ సమ్మె శిబిరంలో వట్టెపు సైదులు, కె.వెంకన ్న,



అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చలమల వెంకటేశ్వర్లు, భూక్య సైదా, మోషయ్య, వీరయ ్య, కాశీనాథం, నాగేశ్వరరావు, కోటయ్య, నాగిరెడ్డి, భూ లక్ష్మి, దేవకర్ణ, వనిత, రాణి, జ్యోతి, మరియమ్మతోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యం

**హుజూర్‌నగర్ జూలై 8 ప్రభాతవార్త**

కుల వృత్తులను ఆదుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద రెండవ విడత గొర్రెల పంపిణీ కా ర్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పశు సంపద అభివృద్ధితోపాటు గొర్రెల పెంపకందారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుందనా ్నరు. స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వం లక్ష్యమని సిఎం కెసిఆర్ నాయకత్వంలో మార్గదర్శకంలో గొల్ల కురుముల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణీ పథకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ పార్ీ ్ట అధ్యక్షు లు



చిట్యాల అమర్‌నాద్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, కడియం వెంకటరెడ్డి, దొంతగాని శ్రీనివాస్, బెల్లంకొండ అమర్, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త**

తమ న్యాయపరమైన కోరికలను తీర్చాలని, కనీస వేతనం, రెగ్యులరైజేషన్, ప్రమోషన్లు వంటి డిమాండ్లు ప్రభుత్వం తీర్చడంలో విఫలమయ్యిందని, ఎంతో కాలంగా ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటున్నా బుట్టదాఖలు చేస్తున్నారు కాబట్టే నేడు వారు సమ్మె బాట పట్టారని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పంచాయితీ సిబ్బంది నరివధిక సమ్మె మూడవ రోజులో భాగంగా ఆయన దీక్షా శిబిరంలో వారితో పాటు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.25 వేల జీతం, 10 లక్షల రూపాయల జవిత భీమా, ఉద్యోగభద్రత వంటి అన్ని అంశాలను అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కారోబార్, బిల్ కలెక్టర్లను, పంచాయితీ కార్యదర్శులుగా నియమిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా వెంటనే గ్రామపంచాయితీ సిబ్బంది కోరికలను వెంటనే తీర్చాలని ఆయన గ్రామపంచాయితీ సిబ్బంది తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజ్ఞాపుర ం




సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, వేముల వెంకన్న, పుల్లెంల లింగయ్య, బైరోజు వెంకటాచారి, లింగాల రాములు, మంద అంజమ్మ, ప్రజ్ఞాపురం శ్రవణ్ కుమార్, జటంగి శంకర్, వడ్డేపల్లి శ్రీను, జాని, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, ప్రజ్ఞాపురం సందీప్, నరేశ్, బోయపల్లి ఆర్యాగౌడ్,

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు నాయకుల సంఘీభావం

**నిడమనూరు, జూలై 8 ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప ్త సమ్మె మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయితీ



కార్మికుల సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాములు, జాయింట్ కార్యదర్శి పుల్లయ్య, కోశాధికారి విజయ్, నరసింహ, రామలింగయ్య, క్రాంతి, శ్రీను, శివ, లింగయ్య, వెంకటమ్మ, సైదమ్మ, భాగ్యమ ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 10,458 రైతులకు రైతుబంధు జమ

**నేరేడుచర్లటౌన్ జూలై 8 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలో 10,458 మంది రైతులకు వానాకాలం పెట్టుబడి సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుబంధు రూ.8,71,67,998లు రైతుల ఖాతాల్లో జమ అయనట్లు మండల వ్యవసాయ విస్తరణాధికారిఅన్వేష్ శనివారం తెలిపారు. మండలంలో 11,508 మంది రైతులకుగాను శనివారం వరకు 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు జమ అయినట్లు, ఇంకా 5 ఎకరాలపైన ఉన్న 1,050మంది రైతులకు రైతుబంధు జమ కావలసి ఉందని తెలిపారు.

# ఘనంగా మహానేత జయంతి

**నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త**



దివంగత మహానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ ,108,104,రీయంబర్స్‌మెంట్, ఉచిత కరెంట్, పావలా వడ్డీ రుణాలు వంటి పథకాల ద్వారా ప్రజల మనసు గెలుచుకున్నారు అని అన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆనాడు వైఎస్ రాశేఖర్ రెడ్డి పాలన మళ్ళీ తిరిగి వస్తుందని అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్, వేముల వెంకన్న, పుల్లెంల లింగయ్య, బైరోజు వెంకటాచారి, లింగాల రాములు, మంద అంజమ్మ, ప్రజ్ఞాపురం శ్రవణ్ కుమార్, జటంగి శంకర్, వడ్డేపల్లి శ్రీను, జాని, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, ప్రజ్ఞాపురం సందీప్, నరేష్, బోయపల్లి ఆర్యాగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ పూర్తికి సహకరించండి - ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త**



బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణంలో భూమి కొల్పోయిన రైతులు ప్రాజెక్టు పూర్తికి సహ్కారించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కోరారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా భూమి కోల్పోతున్న నార్కట్‌పల్లి మండలంలోని తిరుమలగిరి రైతులతో ఆయన మాట్లాడారు, భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బిజేపీ పార్టీల కార్యకర్తలు

**భువనగిరి, ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నాయకత్వంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజేపీ పార్టీలకు చెందిన 80 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చిన్న పిన్నం సీతయ్య, పిన్నెం గణేష్, జిన్న రమేష్, కుచ్చుల స్వామి, పిన్నెం కనకరాజు, పాముల భిక్షపతి, అన్నెపు ఎల్లయ్య, అన్నెపు నందు, బోనాల బాలు, మరో 80 మంది కార్యకర్తలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంథాలయ చైర్మన్ జిల్ల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, నరాల వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ పాల సంఘం అధ్యక్షులు చిన్న నరసింహ, బస్వాపురం పాల సంఘం అధ్యక్షులు కస్తూరి పాండు, తదితరులు పాల్గొన్నారు.

# దిగజారిన ప్రధాన మోడి వ్యాఖ్యలు

## -శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, జూలై 8 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కుటుంబ పాలన అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు అయన దిగజారుడు తనానికి నిదర్శమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ హన్మకొండలో ఏర్పాటు చేసిన బిజెపి బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ కుటుంబ పాలన అవినీతి డిల్లీ దాకా పాకిందపడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ప్రధానమంత్రి నరేంద్రమోడి కేవలం ఇక్కడి ప్రభుత్వంపై అవాకులు చవాకుల పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందన్నారు. ప్రధానిగా మోదీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ సిఎం కెసిఆర్ రైతుభీమా, రుణమాఫీ, కళ్యాణలక్ష్మీ పథకాలు అమలు చేస్తుంటే తొమ్మిది ఏళ్ల పాలనలో బిజెపి 12లక్షల కోట్ల ప్రజాధనం సంపన్నులకు రాయితీ ఇచ్చిందన్నారు. అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుండి ప్రజలు తన్ని తరిమివేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశంలోనే మొదటి రెండు, మూడో స్థానాల్లో ఉన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. అయన వెంట ఎమ్మెల్యే భాస్కర్‌రావులున్నారు.



# బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానీయుడు వైఎస్సార్

## -పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, జూలై 8 ప్రభాతవార్త*

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం విశేష కృషి చేసిన మహానీయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక బంగారుగడ్డలో కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయమ్మ అధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం వైఎస్సార్ ఎనలేని సేవలు చేశారని, తెలుగు ప్రజల కోసం ప్రతి పేదవాడు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోవాలని సదుద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని, ప్రతి పేద విద్యార్థి కూడా ఉన్నత చదువులను అభ్యసించాలని సదుద్దేశంతో ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని, ప్రతి పేద వాడికి సొంత ఇల్లు కల నెరవేరాలని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పెట్టారన్నారు. పెన్షన్ కావాలని కోరుకున్న ప్రతి పేదవానికి వెంటనే పెన్షన్ వచ్చేలా, అభయహస్తం పథకాన్ని మహిళా పొదుపు సంఘాలకు పావులావడ్డీకే రుణాలు, రైతులకు రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాల్ని వైఎస్సార్ హయంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పగిడి రామలింగయ్యయాదవ్, చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, క్రికెటర్ జాని, వార్డు ఇంచార్జిలు శ్రీనివాస్, అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, రవీందర్‌రెడ్డి, మస్తాన్, గోదాల జానకిరాంరెడ్డి, ఫర్వేజ్‌ఖాన్, ఇమ్రాన్, మహేష్, బిక్షం, దేవి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*మిర్యాలగూడ రూరల్, జూలై 8 ప్రభాతవార్త*

ఏళ్ల తరబడి పేరుకపోయిన తమ సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదంటూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి మూడవ రోజుకు చేరింది. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియూ, ఎఐటియుసి, టిజిపికెబియు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య మాట్లాడుతూ అరకొర వేతనాలతో ఉన్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హతలు గల వారికి ఉద్యోగున్నతి కల్పించాలని, పిఆర్‌సిలో ప్రకటించిన విధంగా కనీస వేతనాన్ని అమలు చేయాలని, ప్రత్యేక గ్రాంట్ ద్వారానే వేతనాలు అందించాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించాలని, పెండింగ్ వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఏసయ్య, బుచ్చయ్య, అనూక్, మట్టయ్య, కోటయ్య, రామాంజి, శ్రీను, సైదులు, సైదమ్మ, బిక్షం తదితరులు పాల్గొన్నారు. శనివారం సంఘీభావం తెలిపిన వారిలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యులు గోపి, కాశి, నాయకులు మోహన్‌నాయక్, వీరన్న, మమతలున్నారు.



# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

*నార్కట్‌పల్లి, జూలై 8 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్పల్లి క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్దిదారులకు రూ.9.70 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అండాలుకు లక్ష రూపాయల ఎల్‌ఓసి చెక్కును ఆయన అందజేశారు. నిరుపేదలకు వైద్యఖర్చుల నిమిత్తం అందజేసే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, యల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# పద్మకు ఓయూ డాక్టరేట్..పలువురు అభినందనలు

*మిర్యాలగూడ రూరల్, జూలై 8 ప్రభాతవార్త*



మిర్యాలగూడకు చెందిన రచయిత్రి, ఉపాధ్యాయురాలు ఉప్పల పద్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం(ఓయూ) డాక్టరేట్ ప్రకటించింది. ముదిగంట సుజాతారెడ్డి కథలు-సామాజిక, సాంస్కృతిక దృక్పథం అనే అంశంపై డాక్టర్ పి.వి.ఉమాశశి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ సి.కాశీం, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగి కమలాకరశర్మ, డా.ఎస్‌రఘు, డా.సూర్యాధనంజయ్, డా. ఏలె విజయలక్ష్మీ, డా.వారిజారాణి, పరిశోధన పర్యవేక్షకులు డాక్టర్ ఉమాశశి, ఆచార్య బృందానికి, కవులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మ ప్రస్తుతం మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన పద్మను సాహితీవేత్తలు పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ తండు కృష్ణ, కౌండిన్య, సాగర్ల సత్తయ్య, డాక్టర్ మండల స్వామి, గోవర్ధన్, శంకరయ్య, బండారు శంకర్, రామకృష్ణ తదితరులు అభినందించారు.

# మీనా కళాశాలలో జాబ్ మేళా

*మిర్యాలగూడ క్రైం, జూలై 8 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈఎంఆర్‌ఐ గ్రీన్ సొల్యూషన్ కంపెనీ అధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. డ్రైవ్‌కు 150మంది విద్యార్థులు హాజరు కాగా కంపెనీ ప్రతినిధులు నజీర్, శిరీష, శివారెడ్డిలు ఆయా కేటగిరిల్లో 27మందిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మహమూద్‌అలీ, డైరెక్టర్ షహాలాబూతుల్, ప్రిన్సిపల్ డాక్టర్ హరిబాబు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, జూలై 8 ప్రభాతవార్త*

పదవతరగతి పూర్తి చేసిన , ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్ ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ కోర్సులు ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు(ఎఫ్), ఏఅండ్‌టి కోర్సులలో చేరుటకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న జిపి కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, జూలై 8 (ప్రభాతవార్త)

తమ సమస్యల సాధనకై గ్రామపంచాయితీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేసి జీవో 60 ప్రకారం కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ. 19 వేలు వేతనాన్ని అందించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు గుగ్గిళ్ల ఏడుకొండలు, గుగ్గిళ్ల రవి, రణపంగ శ్రీనివాస్, రణపంగ



సైదులు, రజిత, ఎల్లమ్మ, ముత్తమ్మ, నరేష్, నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిజెపి సభకు తరలిన పార్టీ నాయకులు

పెన్‌పహాడ్, జూలై 8 (ప్రభాతవార్త)

హన్మకొండలో నిర్వహించిన ప్రధాని మోదీ బిజెపి విజయ సంకల్ప భారీ బహిరంగ సభకు శనివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. పార్టీ మండల అధ్యక్షులు పోకల రాములు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. అదే విధంగా లింగాల గ్రామం నుండి కూడా తాళ్లపెల్లి మధు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలు ప్రధాని మోదీ పాలనను కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడి బిజెపికి పట్టం కట్టనున్నారని తెలిపారు. తరలివెళ్లిన వారిలో నాయకులు మామిడి సోమయ్య, మామిడి బ్రహ్మం, మామిడి శ్రీనివాస్, తాళ్లపెల్లి మధు, మామిడి గోపి, మామిడి రాంబాబు, మిర్యాల వెంకటేశ్వర్లు, వెంకట్రాములు,



సాయి, కుక్కడపు రామాంజం, మామిడి నితిన్, రాయిరాల జోజి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మూడవ రోజు కొనసాగిన జిజెఆర్ కప్ క్రీడలు

### అలరించిన మహిళల కోలాటం, షాట్‌పుట్, ముగ్గుల పోటీలు

పెన్‌పహాడ్, జూలై 8 (ప్రభాతవార్త)

మండలంలోని వివిధ గ్రామాల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిజెఆర్ కప్ క్రీడలు శనివారం మూడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా మహిళలకు కోలాటాలు, షాట్‌పుట్, ఖోఖో, ముగ్గుల పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో గ్రామాల్లోని ప్రజలను ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామ సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్ షాట్‌పుట్ గేమ్‌ను ఆడి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న మహిళలు క్రీడల్లో కూడా



రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విభజన హామీలను నెరవేర్చాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో మోదీ ఎలా పర్యటిస్తారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రశ్నించారు. పట్టణంలోని నల్లాల బావి సెంటర్ వద్ద డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని ఆయనపై ధ్వజమెత్తారు. అదే విధంగా రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్, మెడికల్ కాలేజ్, ఐటిఐ, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలు ఎటుపోయాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తెలంగాణ పర్యటనకు రావడానికి మనసు ఎలా ఒప్పిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం



ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, జిల్లా కార్యదర్శి జె. నర్సింహారావు, వేల్పుల వెంకన్న, కేసగాని భద్రయ్య, ఎండి జహంగీర్, బచ్చలకూర రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

కనగల్, జూలై 8 (ప్రభాతవార్త)

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా



నియమించాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్మికుల పట్ల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, కొంగల నర్సింహ, చిత్రం శివ, సురేష్, పుష్ప, వెంకన్న, యల్లమ్మ, మంజుల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట



జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాల్లో గల దేవాయాల్లో, దేవాలయ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. శనివారం జూమ్ మీటింగ్ ద్వారా ఎండోమెంట్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ జూమ్ ద్వారా మాట్లాడుతూ కేటాయించిన ల క్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. దేవాలయాల్లో మున్సిపల్ కమీషనర్లు, రూరల్ ప్రాంతాల్లో గల దేవాలయాల్లో ఎంపీడీలు, ఎంపీవోలు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించాలనా న్నారు. ఫారెస్ట్ నర్సరీ లేదా ప్రైవేట్ నర్సరీలలోని పెద్ద మొక్కలను సంబంధించిన భూములలో నాటాలని, దేవాలయాల ఆవరణల్లో రావి, జమ్మి, పూల మొక్కలు నాటాలని సూచించారు. ఖచ్చితమైన యాక్షన్ ప్లాన్‌తో పటిష్టమైన చర్యలు చేపట్టి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేసి అవార్డులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డీపీవో యాదయ్య, ఎండోమెంట్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టల పంపిణీ

ప్రభాతవార్త, సూర్యాపేట



పట్టణంలోని 10వ వార్డులో శనివారం సుధాకర్ పివిసి చైర్మన్ మీలా మహదేవ్ అందించిన చెత్త బుట్టలను జాహ్నవి టౌన్‌షిప్‌లో నివసిస్తున్న కుటుంబాలకు తడి, పొడి, హానికరమైన చెత్తగా వేర్వేరుగా అందించే విధంగా మూడు బుట్టలను శనివారం మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాహ్నవి టౌన్‌షిప్‌లో నివసిస్తున్న ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. దీని వలన సూర్యాపేట పట్టణం స్వచ్ఛ సూర్యాపేటగా చేసుకుందామన్నారు. అదే విధంగా సూర్యాపేటకు ఇప్పటి వరకు మూడు జాతీయ అవార్డులు వచ్చినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన పట్టణ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో తడిచిన తొమ్మిదేళ్లలో సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామానుజులరెడ్డి, టౌన్‌షిప్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు మృతి కుటుంబానికి తీరని లోటు

పెన్‌పహాడ్, జూలై 8 (ప్రభాతవార్త)



ఇరుగు ఏసు మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని రంగయ్యగూడెం గ్రామానికి చెందిన ఇరుగు ఏసు ఇటీవల మృతి చెందగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు ఇరుగు నాగయ్య, నెమ్మాది ఆదివయ్య, వెలుపుల వెంకన్న, నకిరేకంటి దేవయ్య, గోపాల్, దాస్, వీరయ్య ఉన్నారు.

# సమ్మె బాటలోకి వెళ్ళిన గ్రామపంచాయతీ కార్మికులు

## -నీటి కోసం అల్లాడుతున్న పల్లె ప్రజానీకం

*గుండాల, ప్రభాతవార్త :*

చాలీచాలని వేతనాల నడుమ తమ కుటుంబాలు నలిగిపోతున్నాయంటూ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాటలోకి వెళ్ళారు. ఫలితంగా గ్రామాల్లో గుక్కెడు మంచి నీళ్ల కోసం అల్లాడుతున్నారు. గ్రామపంచాయతీ ఆకిర్మకులు సమ్మె బాటలోకి వెళ్తున్నట్లు నోటీసు ఇచ్చినందుకు సంబంధించిన గ్రామానికి గ్రామపంచాయతీ కార్యదర్శులకు అప్పగించి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిత్యం ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే పంపు డ్రైవర్లు సైతం సమ్మెబాటలో ఆందోళన చేస్తుండడంతో పల్లె ప్రజానీకానికి గుక్కెడు మంచినీళ్ళు అందించడానికి స్థానిక సర్పంచ్‌లు పడరాని పాట్లు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో మంచినీటి సరఫరా చేసే నిర్వహణ పట్ల అవగాహన లేని సర్పంచ్‌లు నీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి పడుతున్న ఇక్కట్లు అన్ని, ఇన్ని కావు. ఉద్యోగ భద్రత లేక నిత్యం సమస్యల లోగిళ్ళ నడుమ విధులు నిర్వహిస్నున్త్న గ్రామపంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాల నడుమ కాలం వెల్లదీస్తున్న తమ గోడును పట్టించుకున్న నాథుడే కరువయ్యారంటూ గ్రామపంచాయతీల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా సుమారుగా 5285 మంది గ్రామపంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో యాదాద్రిభువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 1513 మంది గ్రామపంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికి జీవో 51 కింద రూ.8,500ల చొప్పున గ్రామపంచాయతీ ఖజానాల నుండి చెల్లింపులు జరుగుతున్నాయి.



గ్రామపంచాయతీ ఖజానాల్లో నిధులు లేకపోతే నెలల తరబడి వేతనాలు అందక పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని పలు గ్రామాలకు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొన్న సందర్భంగా పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు విలేకరుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు.ఇదిలా ఉండగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక అనేకమంది నిరుద్యోగులు గత్యంతరం లేకగ్రామపంచాయతీ బిల్‌కలెక్టర్‌లుగా, కారోబార్లుగా, పంపు డ్రైవర్‌గా గత దశాబ్ధాల కాలంగా విధులు నిర్వహిస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఇటీవల మల్టీపర్పస్ జీవో కింద కారోబార్లు, బిల్‌కలెక్టర్‌లు సైతం ట్రాక్టర్‌డ్రైవర్‌లుగా మారడంతో పాటు ఇతర విధులు నిర్వహించాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని బుధవారం నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాటలోకి వెళ్ళడంతో గ్రామాల్లో ప్రజలకు మంచినీళ్ళు తాగించడానికి కొన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లు, మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్‌ల కుటుంబసభ్యులు పానాలు పట్టుకొని పంపు డ్రైవర్‌లుగా విధులు నిర్వహించాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొంది.

# ఆలేరులో ఆగని కాంగ్రెస్ వర్గపోరు విభేధాలు

*గుండాల, ప్రభాతవార్త :*

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్గ విభేధాలు మరొకసారి తెరపైకి వచ్చినట్లు కనిపిస్తుంది. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కసరత్తు జరగుతున్న తరుణంలో నియోజకవర్గంలో జరిగిన మండల కమిటీ నియామకాల్లో మరోమారు వర్గ విభేధాలు బయపడుతున్నట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. వాస్తవంగా సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సంసిద్ధులైన వ్యక్తులకే మండల పార్టీ అధ్యక్షులుగా నియమించాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కాగా ఆలేరు నియోజకవర్గంలో కార్యకర్తల అభిప్రాయాలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ బాధ్యులను నియమిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నెల 5న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరున పీసీసీ అధ్యక్షులకు రేవంత్‌రెడ్డికి నియోజకవర్గం పరిధిలోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించాలని లిఖితపూర్వకంగా సిఫారసు చేశారు. ఇదిలా ఉండగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షులుగా సింగిర్తి మల్లేశం, తుర్కపల్లి మండలం పార్టీ అధ్యక్షులుగా ధీరావత్ శంకర్‌నాయక్‌ను, ఆలేరు మండల పార్టీ అధ్యక్షులుగా కందరాజు వెంకటరాజును, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులుగా కానుగు బాలరాజ్‌గౌడ్‌ను, రాజాపేట మండల పార్టీ అధ్యక్షులుగా నెమిలే మహేందర్‌గౌడ్‌ను, ఆత్మకూరు(ఎం) మండల పార్టీ అధ్యక్షులుగా యాస లక్ష్మారెడ్డిని, గుండాల మండల పార్టీ అధ్యక్షులుగా ఏలూరురామ్‌రెడ్డిని, మోటకొండూర్‌మండల పార్టీ అధ్యక్షులుగా ఎల్లాముల సంజీవరెడ్డిని నియమించాలని కోరుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పీసీసీ అధ్యక్షులకు ఈ నెల 5న సిఫారసు చేశారు. ఇదిలా ఉండగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన 8 మండలాల మండల పార్టీల అధ్యక్షులు పేర్లలో మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులుగా ఎల్లంల సంజీవరెడ్డి, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు ధీరావత్ శంకర్‌నాయక్ పేర్లు ఉండగా వారి స్థానంలో నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల పరిధిలో నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి జారీ చేసిన నియామక ఉత్తర్వులు గల్లంతయ్యాయి. వారి స్థానంలో మోటకొండూర్ మండలంలో మండల పార్టీ అధ్యక్షులుగా సీరబోయిన మల్లేష్‌యాదవ్, తుర్కపల్లి మండలం పార్టీ అధ్యక్షులుగా భూరెడ్డి జ్యోతిరెడ్డిలను నియమించినట్లు మల్లు రవి జారీ చేసిన నియామక ఉత్తర్వులు పేర్కొని ఉండడంతో తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఆగమేఘాల మీద రాత్రికి రాత్రే 24 గంటలు గడవక ముందే మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన సీరబోయిన మల్లేష్‌యాదవ్ బదులుగా ఎల్లంల సంజీవరెడ్డిని నియమిస్తూ పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి ఈ నెల 7న మరో ఉత్తర్వులను జారీ చేయడంతో ఆలేరు నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేధాలు మరోమారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకాల్లో స్పష్టంగా బయటపడినట్లు తెలుస్తుంది. నియోజకవర్గం పరిధిలో 8 మండలాల్లో ఏ ఒక్క మండల పార్టీ శాఖ అధ్యక్షులను గొల్ల, కురుమ సామాజిక వర్గాలకు కేటాయించిన దాఖలాలు లేకపోవడంతో ఇదే సామాజిక వర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఈనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తొలుత ఈ సామాజిక వర్గానికి చెందిన సీరబోయిన మల్లేష్‌యాదవ్‌ను మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ సాక్షాత్తు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి ఈ నెల 5న లిఖితపూర్వకంగా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు జారీ చేసిన 24 గంటలు గడవక ముందే మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షులుగా నియామకమైన సీరబోయిన మల్లేష్‌యాదవ్ స్థానంలో ఎల్లాముల సంజీవరెడ్డిని నియమిస్తూ పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి ఈ నెల 7న మరో లేఖను జారీ చేశారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకులు, కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఆలేరునియోజకవర్గంలో గొల్ల, కురుముల సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు సుమారుగా 45 వేల నుండి 50వేల మంది ఉన్నారు. నియోజకవర్గంలో 8 మండలాలు ఉన్నప్పటికి ఏ ఒక్కమండలానికి ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు నియామకం జరగకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో మరో మారు తీవ్ర అసంతృప్తి జాలలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా మరికొద్ది నెలలోనే సంస్థ గత ఎన్నికలు జరిగే వాతావరణ కనిపిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నియామకాల్లో వర్గ విభేధాలు కొట్టేసినట్లు కనిపించడంతో పోటీ చేయాలనే ఆలోచనలు చేస్తున్న అభ్యర్థుల్లో సైతం తీవ్ర గంధరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# 333వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 333వ రోజు చుట్టూ ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లూరి చిన్నపోచయ్య, బందిల యాదగిరి, శ్యామలాభాస్కర్, ఎలగంధుల శ్రీనివాస్, ఇమ్మడి శ్రీనివాస్, బందరి రాజు, గోలుసుల శ్రీనివాస్, కంటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, గోళి కిరణ్, కటకం గణేష్, బల్ల బలరాజు, గణపురం నర్సింహులు, లెల్లెపటి




పాపిరెడ్డి, యం.డీ.హుస్సేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జేఏసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం గోలన్‌కొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలమంది యువకులు కొమరాజుల అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని డీసీసీబీ చైర్మన్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఆలేరు అంటేనే బీఆర్ఎస్‌కు కంచుకోటగా మారుతుందని అన్నారు. నియోజకవర్గంలో యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరాజుల అశోక్, దానమైన నాగరాజు, బలంతుల ప్రశాంత్, కట్కూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన పాల సొసైటీ సభ్యులకు ఆర్థిక సహాయం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శనివారం మదర్ డైరీ పాల ఉత్పతిదారుల సహకార సంఘంలో గత కొంతకాలం నుండి పాలు పోసిన ఇద్దరు రైతులు మృతిచెందిన గుర్రంకల జంగయ్య లక్కాకుల సత్తయ్యకు మదర్ డైరీ నుండి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుగుల మల్లేష్,మారబోయిన రాజు, పోగుల శ్రీనివాస్, పలుగుల శ్యాంసుందర్, ఎరుకల శ్రీనివాస్, వెంకటేశం, లక్కాకుల మల్లేశం, కనుకు కిష్టయ్య, పలుగుల రాజు, కొత్తకొండ రామచంద్రం, బాల మల్లేష్, ఫీల్డ్ సూపర్‌వైజర్ భూపాల్‌రెడ్డి, కార్యదర్శి దుడుక బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు జిల్లా సహాయ కార్యదర్శి మద్దతు

*రాజాపేట, ప్రభాతవార్త :*




రాజాపేట మండలం గ్రామపంచాయతీ కార్మికుల 3వ రోజు సమ్మెకు మద్దతుగా శనివారం సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయ్‌భాగ్య పాల్గొని సంఘీభాగం తెలిపి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను నెంవేర్చాలని సమస్యలను ప్రభుత్వ ం వెంటనే పరిష్కరించాలని సమస్యలను పరిష్కరించే వరకు వెంటుండి పోరాటంలో పాల్గొంటామని అన్నారు.

# మేము నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం

## - కోవర్టులని ముద్ర వేయడం సమంజసం కాదు

మునుగోడు జూలై 8 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో ముప్పై ఏళ్లనుండి నిబద్ధత గల కార్యకర్తగా ఉంటూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనునిత్యం పని చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏరా ్టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి సంబంధించి మండలపరిధిలోని క్రిష్టాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండు పరా ్యాయాలు పార్టీకి సేవలందించానన్నారు. అలాగే మండల యువజన కాంగ్రెస్‌తోపాటు బిసి యువజన సంఘంలోకీలకంగా పని చేసే పార్టీకి చేసిన సేవలు గుర్తించి తెలంగాణ రా ష్ట్ర కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు ము నుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జ్ చల్లమల కృష్ణారెడ్డికి మునుగోడు మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతోమండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులను, బూత్ కమిటీలను, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను, యువజన కాంగ్రెస్ కమిటీలను నియామకాలు చేపట్టి పార్టీ బలోపేతానికి పని చేశామన్నారు. అలాంటి మమ్ములను గాంధీభవన్ సాక్షిగాపాల్వాయి స్రవంతి కోవర్టులని ముద్ర వేయడం సమంజసం కాదన్నారు. మునుగోడు నియోజకవర్గ ంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మీ తండ్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించుకున్నామన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమె ్మల్యేస్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే 28వేల ఓట్ల మెజార్టీతో రెండవస్థానంలో నిలబెట్టిన సంగతి మరిచిపోయారని పాల్వాయి స్రవంతిపై నిప్పులు చెరిగారు. ఒక బిసి బిడ ్డగా మునుగోడు మండల అధ్యక్ష పదవికి నేను అర్హుడను కాదా అని ప్రశ్నించారు. నీ అనుచరులతో గాంధీభవన్ ముందు ధర్నా చేసి పదవిని తొలగించాలని చూస్తావా.. వేల మంది కార్యకర్తలతో అడుగడుగునా నిన్ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గట్టుప్పల్ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత ్యనారాయణ, ఉపాధ్యక్షులు రావిల్ల రవి, జిల్లా నాయకులు నసూ ్నరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, మదగోని యాదయ్య, బొమ్మగాని అనిల్‌గౌడ్, జాల చందుయాదవ్, కందుల సూర్యప్రకాశ్, మేకప్రదీప్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు దినేష్, పాలకూరి మహేష్, రడం వెంకన్న, సైదులు, యాదయ్య, రాజు, రమేష్,శ్యామ్, నక్క వెంకన్న, బోయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీ సిబ్బంది డిమాండ్లను వెంటనే తీర్చాలి

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



ఇచ్చిన హామీల మేరకు గ్రామ పంచాయితీ సిబ్బంది జీతాలు పెంచడంతోపాటు వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయితీ రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు కొనసాగుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె మూడవరోజుకు చేరిన నేపధ్యంలో ఆయన దీక్షా శిబిరానికి చేరి వారికి మద్దతుగా నినాదాలు చేశారు.పంచాయితీ సిబ్బందికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార ్యక్రమంలో పిఆర్‌పిఎస్ నాయకులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



ఇటీవలి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నార్కట్‌పల్లికి చెందిన వంగాల సందీప్ మృతి పట్ల స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సంతాపం వ్యక్తం చేశారు.శనివారం సందీప్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వార్డు కౌన్సిలర్‌లు

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీలో మైనార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్కే అనీఫును నియమించారు. మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి 12 వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీ ప్రజల కోసం ఎంతో మేలు చేస్తున్న మన ఎమ్మెల్యే తుంగతుర్తిలో ప్రతి గడపగడపకు తిరిగే నాయకుడు మన ఎమ్మెల్యే ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యపరిచే నాయకుడు ఎమ్మెల్యే ఇలాంటి నాయకుడు కోసం మనందరం కలిసి ముచ్చటగా మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాధరికిషోర్‌కుమార్‌ను గెలుపించుకుందామని, మైనార్టీలంతా ఒక తాటిపైకి వచ్చి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బందెల శ్రీను, బీఆర్ఎస్‌కేవీ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు బలుం మధుకుమార్, కూరెళ్ల యాదగిరి, నరసింహా, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు

భువనగిరి, ప్రభాతవార్త :

దివంగత నేత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 74వ జయంతి వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు అతహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కిసాన్‌నగర్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అతహర్ మాట్లాడుతూ .. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా పరిపాలన చేశారని కొనియాడారు. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకం ప్రవేశపెట్టి రైతును రాజు చేశాడని గుర్తుచేశారు. ఆదేవిధంగా 104, 108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీపథకం పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించారని ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించారని తెలిపారు. ఎవ్వరూ చేయని విధంగా మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో రాజన్న రాజ్యం స్థాపించే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వే వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు ములుగు రాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కరకాల రమేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు వాహేద్, బీబీ నగర్ మండల అధ్యక్షులు మట్ట శ్రవణ్, నాయకులు తుమ్మల నర్సింహా, ఇళ్ళ శ్రీనివాస్, నవీన్, లతీఫ్, అసద్, వసీమ్, నేహాల్, ముజుహీద్, జకీ, జవాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, ప్రభాతవార్త :




తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటాచారికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సహకారంతో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని శనివారం గ్రామశాఖ అధ్యక్షుడు జంకల ఎల్లేష్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్, బుద్ధి మల్లయ్య, సాప కనకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధన హై స్కూల్లో గోరింటాకు మహోత్సవం

భువనగిరి, ప్రభాతవార్త :





సాధన హై స్కూల్‌లో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవాన్ని కన్నులపండుగగా ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుని ఎర్రగా పండిన అరచేతులు చూసుకుంటూ తమ భవిష్యత్తు సైతం ఇదేవిధంగా ఉండి ఆశలు పండుతాయని, ఆనందంగా ఒకరినొకరు పంచుకుంటూ ఆశలలో గిల్లుతో జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జిట్ట సంగీతా మాట్లాడుతూ .. ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనాప్‌రెడ్డి, డైరెక్టర్స్ వెంకట్‌రెడ్డి, రవి, ఉపాధ్యాయులు సొల్లేటి భవాని, స్వప్న, పుష్ప, స్వరాజ్యం, రాణి, శోభ, ఆస్రా, అశ్విత, సిద్దిక్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శిర్గమళ్ల ముత్తమ్మకు నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు

మునుగోడు జూలై 8 ప్రభాతవార్త



మునుగోడు మండలపరిధిలోని కొరిటకల్ గ్రామానికి చెందిన శిర్గమల్ల ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం శిర్గమల్ల ముత్తమ్మ పార్థీవదేహాన్ని మాల మహానాడు నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్, శిర్గమల్ల కిశోర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లం బాలశివరాజు, అద్దంకి రామలింగయ ్య, అద్దంకి పెదలింగయ ్య, అద్దంకి వెంకటయ ్య, అద్దంకి యాదగిరి,అద్దంకి జగన్, శిర్గమల్ల రమేష్, గోలి నాగేందర్, శిర్గమల్ల జయరాజ్, శ్రీను, యాదయ్య, రవీందర్, అద్దంకి వెంకన్న, శిర్గమల్ల వెంకన్న, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## వంటావార్పుతో నిరసన తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది శనివారం మూడవ రోజు సమ్మె శిభిరంలో కూర్చున్నారు. వంటావార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు కూరెళ్ళ క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు రేగటి శ్రీను, గౌరవ అధ్యక్షులు పెండెం సత్యపాల్, నోముల స్వామి, సూదగాని రమేష్, సుధాకర్, సైదులు, రఫీక్, బోడరామునరసయ్య, పద్మ, లలిత, ఉప్పలమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు ..

## - నల్లగొండ టుటౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

*నల్లగొండటౌన్ జూలై 8 ప్రభాతవార్త*

మూఢ నమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఆర్థికంగా చితికిపోవద్దని నల్లగొండ టుటౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పానగల్ బైపాస్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ రబ్బాని, కానిస్టేబుల్ దుర్గరాజు క్షుద్ర పూజలు చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పానగల్‌కు చెందిన 11 సంవత్సరాల బాలిక అనారోగ్యంతో కొద్ది రోజులుగా బాధపడుతుంది. ఈ విషయాన్ని ఆసరాగా చేసుకున్న మంత్రగాళ్లు బాగు చేస్తామని సాకుతో ఆ కుటుంబంనుంచి రూ.11 వేలకు ఒప్పందం కుదుర్చుకొని శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పానగల్ బైపాస్‌లో క్షుద్రపూజలు చేస్తున్నారు. ఆ సమయంలో పెట్రోలింగ్ కోసం అటుగా వెళ్లిన హెచ్సీ రబ్బానీ, పిసి దుర్గరాజుల కంటబడటంతో వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు టు టౌన్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని, కష్టపడిసంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని సూచించారు. మంత్రాల పేరుతో, ఇతర ఉచిత సలహాలతో డబ్బులు కాజే సే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచి మోసాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

*నేరేడుచర్లరూరల్ జూలై 8 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గంట చిన్న మల్లా రెడ్డి తల్లి గంట పుల్లమ్మ అకాల మృతి చెందగా శనివారం హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లకు ౕమల్ల జ్యోతిభిక్షం, మున్సిపల్‌చైర్మన్ చందమళ్ల జయబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్యయాదవ్, చిల్లేపల్లి సింగిల్ విండో చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, గ్రామ సర్పంచ్ గంట పెద మల్లారెడ్డి, మండలపార్టీ యూత్ అధ్యక్షులు నందిపాటి హిందుజ, పట్టణ యూత్ అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నందిపాటి గురవయ ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు బుడిగె సతీష్, రైతు సమన్వయ సమితిఅధ్యక్షులు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అందరూ కలిసి వ్యాపారం చేసుకోవాలి - సర్పంచ్

*నార్క ట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త*

గ్రామంలో ప్రాంతాల భేదం లేకుండా పోటీతత్వంతో కాకుండా సామరస్య వాతావరణంలో వ్యాపారం చేసుకోవాలని నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న అన్నారు.గ్రామంలో మారా ్వడీల వ్యాపారం వద్దంటూ వినతి చేసిన గ్రామ వ్యాపరస్థులకు మార్వాడీలకు మధ్య సంధి కుదిర్చారు .ఇప్పటికి ఉన్నవారు తప్ప కొత్తవారు వ్యాపారంలోకి రాకుండా చూడాలని, నాణ్యమైన వస్తువులను సమాన ధరలకు విక్రయించాలని, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాకుండా అందరూ ఒకే రకంగా వ్యాపారం చేసుకోవాలని, నకిలీ వస్తువులను అమ్మకూడదని, అటువంటివి ఏమైనా వెలుగులోకి వస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వ్యాపరస్థుల కమిటీలో సభ్యులుగా చేరి అందరితో సమానంగా నడుచుకోవాలని అన్నారు.సర్పంచ్ చేసిన సూచనలను గౌరవిస్తామని కొత్తవారు వ్యాపారాలు చేయకుండా చూస్తామని మార్వాడి వ్యాపరస్థులు హామీ ఇచ్చారు.అందరికీ యోగ్యమైన విధంగా సూచించినందుకు సర్పంచ్‌కు వ్యాపరస్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బోడ వెంకన్న, కొప్పు అంజనీ కుమార్, అర్ధం శ్రీనివాసులు, బెల్లి వెంకన్న, బోయపల్లి శ్రవణ్ కుమార్, బండారు సంతోష్, కనకారావు, బండారు శ్రీనివాసులు, పల్లెర్ల సత్యనారాయణ, నాగరాజు, యాదగిరి, వివిధ రంగాల వ్యాపరస్థులు పాల్గొన్నారు.




# ఘనంగా జ్యోతి బసుకు నివాళులు

*నార్క ట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త*

నమ్మిన సిద్ధాంతానికి కడవరకూ కట్టుబడి ఉండి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోయేలా జీవించిన మహానేత జ్యోతిబసు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు అన్నారు.శనివారం జ్యోతిబసు 109వ జయంతి సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు.జ్యోతి బసు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.దేశరాజకీయాల్లోనే విశిష్ట నేతగా గురింపు పొంది, ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ యోధుడు, 23 ఏళ్ళ పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా నిరాటంకంగా ఉండి రికార్డు సృష్టించారని కొనియాడారు.ప్రజలు మనల్ని ప్రేమించేవరకు మనం ప్రజల వద్దకు వెళుతూనే ఉండాలని ఆయన నమ్మిన సిధా ్ధంతమని వారు అన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, దండు శంకర్ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షుడు, మాదగోని సైదులు, ఐద్వా నాయకులు కల్లూరి యాదమ్మ, దండు ఉషమ్మ, ఒంటెపాక రేణు, దండు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.








# ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ సిపిఐ నిరసన

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త*

ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీ మనకొద్దని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ ఇందిరాసెంటర్‌లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్ల కండువాలు, బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని ప్రధాని మోడీకి తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. ప్రధాని పర్యటనను సాకుగా చూపి సిపిఐ నాయకులను నిర్బంధంలోకితీసుకోవడాన్ని ఖండించారు. మతతత్వ బిజెపికి తెలంగాణలో చోటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ ్వరి, సిపిఐ పట్టణ కార ్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, బాదె నర ్సయ్య, పశ్య వెంకటరెడ్డి, ఇందిరాల వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకన్న పాల్గొనా ్నరు.

# ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్‌లో పెర్ల్ విద్యార్ధుల ప్రతిభ



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త*

గత విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షలో స్థానిక పెర్ల్ ఇనిఫినిటిఇంటర్ నేషనల్ పాఠశాల విద్యార్ధులు ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డిపి చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలో మా పాఠశాల విద్యార్ధులు 6వ, 10 వ స్థానాలు సాధించడమే గాకుండా బహుమతులు సాదించారన్నారు. మొత్తం 64 మంది విద్యార్ధులు పాల్గొనగా 50మందికి పైగా గుర్తింపు సాధించి పాఠశాల ప్రతిభను చాటారు. విద్యార్ధులను భవిష్యత్‌లోఇంకా ఉన్నతమైన స్థా నాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గోల్డెన్ స్కూల్ అవార్డ్ కూడా పెర్ల్ స్కూల్‌కు దక్కినట్లు తెలి పారు. అనంతరం విదా ్యర్ధులకు మెడల్స్, సర్టిఫికెట్స్, స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయితీ కార్మికులను బెదిరింపులు మానుకోవాలి

*నల్లగొండటౌన్ జూలై 8 ప్రభాతవార్త*

తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న ఆయన వైఖరిని సిఐటియు నల్లగొండ పట్టణ సమన ్వయ కమిటి కన్వీనర్ దండంపెల్లి సత్తయ్య శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సమ్మెలు, పోరాటాల ద్వారా తెలంగాణ సాధించుకున్న ప్రభుత్వ ప్రతినిధి సమ్మెలను హేళనగా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తక్కువ వేతనం రూ.8,500తో పని చేస్తున్నగ్రామపంచాయితీ కారి ్మకులకు కనీస వేతనం రూ.21,000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకమార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని ప్రభుత్వం నేడు బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.

## ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త

పదవతరగతి పూర్తి చేసిన , ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాట చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు.ఇంటర్ ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ కోర్సులు ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు(ఎఫ్), ఏఅండ్‌టి కోర్సులలో చేరుటకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ పూర్తికి సహకరించండి - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులు ప్రాజెక్టు పూర్తికి సహ్కారించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కోరారు.ప్రాజెక్టు పనుల్లో భాగంగా భూమి కోల్పోతున్న నార్కట్‌పల్లి మండలంలోని తిరుమలగిరి రైతులతో ఆయన మాట్లాడారు, భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



ఇటీవలి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నార్కట్‌పల్లికి చెందిన వంగాల సందీప్ మృతి పట్ల స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సంతాపం వ్యక్తం చేశారు.శనివారం సందీప్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల, జూలై 8 ప్రభాతవార్త

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనుగుల్ల అచ్చాలు కోరారు. శనివారం స్థానికంగా జరిగిన గీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కెటిఆర్ కల్లు గీత కార్మికులకు ఉఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ద్విచక్రవాహనాలను అందించాలని కోరారు. మామిడి హనుమంతు అధ్యక్షతన జరిగిన మండల ఈ కార్యక్రమంలో నాయకులు గునగంటి కృష్ణయ్య, ఊడుగు సత్తయ్య, మాదగోని దేవయ్య, అంతటి నర్సింహ, బూర్గు శ్రీను, భిక్షమయ్య, వెంకన్న, వెంకన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవోగా శ్రీరాములు

దేవరకొండ,8జులై,ప్రభాతవార్త:



దేవరకొండ నూతన ఆర్డీవోగా బి.శ్రీరాములు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల ఆర్డీవోగా విధులు నిర్వహించిన శ్రీరాములు దేవరకొండకు బదిలీపై వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ఆర్డీవో గోపిరామ్ బదిలీపై వెళ్లారు.

# మూడవ రోజుకు చేరిన గ్రామపంచాయతి సిబ్బంది సమ్మె

నకిరేకల్, జూలై 08 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతి కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతి కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు పల్స సైదులు మాట్లాడుతూ జివో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15600,బిల్ కలెక్టర్‌లు, కారోబార్‌లకు రూ.19500 వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతి సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటును కెటాయించాలని, జనాభా ప్రాతిపాదికన పెరుగుతున్న జనాభా ప్రకారం కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ప్రతి నెల రెగ్యూలర్‌గా వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి వర్కర్‌కు ఇన్సూరెన్స్ రూ.5లక్షలు అమలు చేయాలని, ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె





కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు కందిమల్ల రాంరెడ్డి, కోశాధికారి పబ్బతి శ్రీశైలం, సభ్యులు ఎండి జానిపాషా, వెంకన్న, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రకాశ్, విమల, యాదమ్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

నకిరేకల్, జూలై 08 ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి మాట్లాడారు. పేదల పెన్నిది, జలయజ్ఞంతో ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన రైతు బాంధవుడు, రైతే రాజు అని నమ్మిన నాయకుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, ఫీజు రియంబర్స్‌మెంట్‌తో పేద, మద్యతరగతి విద్యార్థులను చదువుకు దగ్గర చేసిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపాసాటి



శ్రీనివాస్‌యాదవ్, నామిరెడ్డి కృష్ణారెడ్డి, దోనాల సాయిరెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, దేవిక, మహమ్మద్ సర్వర్ మియా, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, వంటెపాక నాగయ్య, యూసుఫ్, అబ్దుల్ మజీద్, నర్సింగ్ మహేష్, నల్లగొండ మహేష్ చాణిక్య, ప్రభు, సాయి, శ్రవణ్, హరిష్, జావిద్, వెంకటేష్, మధు, నాగేందర్, నరేష్, అన్నమయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**....నెల్లికంటి సత్యం**

చండూరు,8జులై,ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది అందరికి కార్మిక చట్టాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కలినపంచాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చండూరు మండల కేంద్రంలో గల మూడురోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది కి సిపిఐ పక్షాన తన సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో చాలీచాలని వేతనాలుతో వెట్టిచాకిరీ చేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19వేల, కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియ మించాలని, ప్రమాదభీమా అందించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్, గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్యగౌడ్, సిహెచ్ ఉషయ్య, గంటా నగేష్; గ్రామ పంచాయితి కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు,నాంపల్లి శంకర్,సిఐటియు మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులను పర్మినెంట్ చేయాలి

కొండమల్లేపల్లి, జులై 8 ప్రభాతవార్త

జిపి కార్మికులను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని టిపిసిసి సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, బిఎస్‌పి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్‌లు అన్నారు. శనివారం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్న జిపి కార్మికులకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేసింది తప్ప నిరంతరం తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులను, కార్మికులను మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. మినిమం బేసిక్‌కు కార్మికులకు రూ.19వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 66 ప్రకారం స్వీపర్లకు రూ.15వేలు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు న్యాయపరంగా రూ.19,500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించి సిబ్బందికి పది లక్షల నష్టపరిహారం ఇవ్వడంతోపాటు కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగె శంకర్‌గౌడ్, సిఎపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కొర్ర నాగరాజునాయక్, బిఎస్‌పి నాయకులు బాలునాయక్, మండల అధ్యక్షులు గ్యార యాదగిరి, ధర్మపురం శ్రీనివాస్, హరి, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత జయంతి

నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త



దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ ,108,104,రీయంబర్స్‌మెంట్, ఉచిత కరెంట్, పావలా వడ్డీ రుణాలు వంటి పధకాల ద్వారా ప్రజల మనసు గెలుచుకున్నారు అని అన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆనాడు వైఎస్ రాశేఖర్ రెడ్డి పాలన మళ్ళీ తిరిగి వస్తుందని అని అన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్, వేముల వెంకన్న, పుల్లెంల లింగయ్య, బైరోజు వెంకటాచారి, లింగాల రాములు, మంద అంజమ్మ, ప్రజ్ఞాపురం శ్రవణ్ కుమార్, జటంగి శంకర్, వడ్డేపల్లి శ్రీను, జాని, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, ప్రజ్ఞాపురం సందీప్, నరేష్, బోయపల్లి ఆర్యాగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి పని



ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రభుత్వాలను కూల్చడమే కేంద్ర ప్రభుత్వ పని అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. వరంగల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై జగదీశ్వర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రధాని హోదాలో ఉండి స్థాయికి తగ్గట్లుగా మాట్లాడలేదని విమర్శించారు. మరోసారి తెలంగాణ రాష్ట్రం మీద, ముఖ్యమంత్రి కెసిఆర్‌పై మోదీ తన అక్కసును వెల్లగక్కారన్నారు. అవినీతిలో బిజెపి కాంగ్రెస్‌ను మించిందన్నారు. మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన అవినీతే ఇందుకు సాక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపై మోదీ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. రాఫెల్ కు ంభకోణం, బ్యాంకులకు లక్షల కోట్లు టోకరా పెట్టిన బడా బాబులు ఎవరో ప్రధాని నరేం ద్ర మోదీ సమాధానం చెప్పాలన్నారు. చైతన్యవంతమైన వరంగల్ ప్రజలు ప్రధాని మాటలు నమ్మరన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల మనస్సులో స్థానం లేదని మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## హరితహారంలో భాగంగా దేవాలయాల ప్రాంగణాలలో మొక్కలు నాటాలి : జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, జూలై 8, ప్రభాతవార్త:** జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాల్లో గల దేవాలయాలలో, దేవాలయ భూములలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు తెలిపారు. శనివారం జూమ్ మీటింగ్ ద్వారా ఎండోమెంట్, మున్సిపల్ కమిషన్స్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ జూమ్ ద్వారా మాట్లాడుతూ కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అన్నారు. దేవాలయాల్లో మున్సిపల్ కమిషనర్లు, రూరల్ ప్రాంతాలలో గల దేవాలయాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు హరితహార కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఫారెస్ట్ నర్సరీలో లేదా ప్రైవేట్ నర్సరీలలో పెద్ద మొక్కలను దేవాలయాలకు సంబంధించిన భూములలో నాటాలని దేవాలయాల ఆవరణలో జమ్మి, రావి పూల మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు. దేవాలయాల ఆవరణలో వద్ద మొక్కలు నాటి వాటి వద్ద భక్తులు సేద తీరేందుకు బల్లాలు కూడా ఎంపీఓలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఘనంగా ఈదమ్మ తల్లి కళ్యాణోత్సవం





**భువనగిరి, ప్రభాతవార్త :** రజకుల ఆరాధ్యదైవం ఈదమ్మతల్లి కళ్యాణం శనివారం పట్టణంలో రజకులు భువనగిరి పెద్ద చెరువు కట్టమీద ఈదమ్మతల్లి దేవాలయంలో కన్నులపండువగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో పోతున్నవాళ్ళు చల్లగురుల రఘుబాబు, ముదిగొండ వెంకటేష్, రత్నాపురం బలరాం, రత్నాపురం శ్రీశైలం, మైలారం లింగం, రత్నాపురం కృష్ణ, నీలం పెంటయ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బైన్‌లోను అమ్మవారికి పటం వేసి చాకలి కులదైవం ఈదమ్మ తల్లి కథ చెప్పి గావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు గుర్రాల శ్రీనివాస్, రచ్చశ్రీనివాస్, ముదిగొండ మహేష్, నీలం లక్ష్మీనారాయణ, నీలం రమేష్, బండారి శంకర్, సిరిపురం సత్తయ్య, నాయిని శ్రీనివాస్, ముదిగొండ గణేష్, ముదిగొండ శివప్రసాద్, ప్రవీణ్, దోసపాటి మురళి, మురళి, కొంచెం విజయ్, రాచర్లమల్ల శ్రీనివాస్, భువనగిరి పరిసర ప్రాంతాల రజక బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పల్లెల్లో విద్యా కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### - మోత్కూరు ఎస్సై ఏ.శ్రీకాంత్‌రెడ్డి



**మోత్కూరు, ప్రభాతవార్త:** మారుమూల పల్లెల్లో విద్యాకేంద్రాలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని మోత్కూరు ఎస్సై ఏ.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు మండలంలోని పాటిమల్లలో శ్రీరాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్‌కుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి సోదరులను ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు నోట్, పుస్తకాలు స్కూల్ బ్యాగులు వంటివి అందజేయడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. నిర్వాహకులు ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రతి రోజు సాయంత్రం విద్యాకేంద్రంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తామని శని, ఆదివారాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు శిక్షణ ఉంటుందని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులు ప్రతి రోజు వచ్చి విద్యా కేంద్రాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమాత ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటనారాయణరెడ్డి, మంగమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ రేగటి మల్లమ్మ, జీ.రాములు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు టీ.ఉప్పలయ్య, ఫౌండేషన్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న దాతలు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభ కోసం స్థలాల పరిశీలన

ప్రభాతవార్త, సూర్యాపేట



సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి గాను ఈ నెల 24న ముఖ్యమంత్రి కెసిఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ వేదిక కోసం శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణంలో పలు స్థలాలను పరిశీలించారు. బహిరంగ సభకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉండే వేదికను ఖరారు చేసి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు.

## రైలు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు



**బీబీనగర్, జూలై 8 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయి పల్లి -పగిడిమర్రి గ్రామాల పరిధిలో ఫలక్‌నామ రైలులో మంటలు చెలరేగి దగ్ధమైన ఘనటపై ఉన్నతాధికారులు ధర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైన రైలు బోగీలను బీబీనగర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేసన్‌లో నిలిపివేశారు. అగి ్న ప్రమాదానికి గల కారణాలను అన్వేశించేందుకు శనివారం డిఐజి సునిల్, గుంటూరు డివిజన్ సేఫ్టీ ఆఫీసర్ విజయ కీర్తిల ఆధ్వర్యంలో బీబీనగర్ రైల్వే స్టేషన్లఓని బోగీలను 12 బృందాలతో కూడిన క్లూజ్ టీం, విద్యుత్ సంబంధించిన అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదానకి గల కారణాలపై అనువణువు పరిశీలిస్తూ ప్రమాదంలో కాలిపోయిన వసు_వులను సేకించారు. ఫలక్‌నామా రైలు ప్రమాదానికి గల కారాణాలు ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది. చార్జింగ్ పాయింట్ వద్ద ఓ ప్రయాణికుడు సిగరేట్ తాగుతున్నట్లు గనమించామని ప్రత్యక్ష సాక్షులు చెప్పడంతో సిగరేట్ కాల్చడమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో ప్రమాదం వెనుక విద్రోహ చర్య ఉండవచ్చా, లేదా మరి ఏదైనా కారణమా అనే మరో కోణంలో ధరా ్యప్తును రైల్వే అధికారులు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఫలక్ నామా రైలు ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం అంతా ఊపిరి పీల్చుకున్నప్పటికినీ ప్రమాదానికి గల కారణాలు పై అధికారులు తమ ధర్యాప్తును ముమ్మరం చేసి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుసు_ంది.



